

16లో

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలి




వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 05, జూన్ 2025 | 16 పేజీలు


## కల్తీ, నాణ్యత లేని విత్తనాలు విక్రయిస్తే

# కఠిన చర్యలు

16లో



పోలీస్,వ్యవసాయ శాఖలతో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు...

అధిక ధరలకు విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

ప్రభుత్వం గుర్తించిన నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు అమ్మాలి : జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ఏజెన్సీ ప్రాంతంలో గత కొన్ని సంవత్సరాలుగా విత్తనం అమ్మకాల పెత్తందారీ వ్యవస్థ వేళ్ళునుకుంది. ఆదివాసి, చిన్నకారు, సన్న కారు రైతులను నకిలీ విత్తనాలు అంటగట్టి నట్టేట ముంచిన సందర్భాలు జిల్లాలో అనేకం ఉన్నాయి. నకిలీ విత్తనాల సాగుతో అప్పుల పాలై అసువులు బాసిన రైతుల కుటుంబాలు అనేక సందర్భాల్లో రోడ్డున పడ్డాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ క్రమంలో నకిలీ,కల్తీ విత్తన విక్రయాలపై ఉక్కు పాదం మోపుతోంది.

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త


















## నా ఎజెండా నియోజక వర్గ అభివృద్ధి మాత్రమే

- పనిచేసే ప్రతీ ఒక్కరికి అవకాశాలు వస్తాయి
- పార్టీ బలోపేతంపైనే ప్రత్యేక దృష్టి : ఎమ్మెల్యే కడియం శ్రీహరి



8లో

## పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.. భూమిని బతికిద్దాం

8లో







# శిశు మరణాలు తగ్గించడాన్ని వైద్య ఆరోగ్య , మహిళా శిశు సంక్షేమ, అనుబంధ శాఖలు సవాల్ గా తీసుకోవాలి





### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ .ప్రతినిధి .ప్రభాతవార్త.** జూన్ 4బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నల్గొండ డివిజన్లలో సంభవించిన శిశు మరణాలపై నిర్వహించిన సమీక్ష సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ఈ విషయంలో అన్ని శాఖలు,వారి ప్రతినిధులు చిత్తశుద్ధితో కృషి చేయాలని పిలుపునిచ్చారు. శిశు మరణాలను తగ్గించేందుకు ఆస్కారమున్న ప్రతి కేసు విషయంలో మొదటి నుండి కృషి చేయాలని, ఒక శిశువుని కాపాడడం వల్ల ఒకరి జీవితాన్ని రక్షి ంచిన వారమవుతామని అన్నారు. ఈ బాధ్యతను ఒక ఉద్యోగిగా కాకుండా, ఒక మనిషిగా ఇతరుల ప్రాణాలు రక్షి ంచే అవకాశం మనకు దక్కడం అదృష్టంగా భావించి పని చేయాలని చెప్పారు . మరణాలను తగ్గించేందుకు మహిళ గర్భం దాల్చినప్పటి నుండి శిశువు పుట్టిన తర్వాత ఒక సంవత్సరం వరకు నిరంతరం పరీక్షలు నిర్వహిస్తూ, పర్యవేక్షి స్తూ తల్లి, బిడ్డ ఆరోగ్యాన్ని పరిరక్షి ంచాలన్నారు.మొదటి కానుపుకే కాకుండా రెండు, మూడు ఎన్ని కాన్పులైనా సరే తప్పనిసరిగా ఈ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు .జిల్లాలో శిశు మరణాలు సంభవించ కుండా ఉండేందుకు గాను జిల్లా యంత్రాంగం తరఫున అవసరమైన పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామని, ప్రత్యేకించి శిశు మరణాలు తగ్గించడంలో వైద్యాధికారులు, ఆశ అంగన్వాడీ ల బాధ్యత ఎక్కువగా ఉంటుందని, సాధ్యమైనంత వరకు శిశు మరణాలు లేకుండా చూసుకోవాలని అన్నారు. ఎక్కడైనా కుటుంబ సమస్యలు ఉన్నట్లయితే ఈ కేసులను సిసిఎంబి, టిఫ్ఫా పరీక్షలకు పంపించాలని తెలిపారు.భవిత కేంద్రాల ద్వారా మానసిక వైకల్యం కలిగిన , విభిన్న సామర్థ్యాలు కలిగిన పిల్లలకు అందించే సేవలపై జిల్లా కలెక్టర్ సమీక్షి స్తూ జిల్లాలో సుమారు 700 మంది పిల్లలు మానసిక వైకల్యంతో బాధపడుతున్నారని, జన్యుపరమైన లోపాల వల్ల కొంతమంది మానసిక వికలాంగులుగా జన్మిస్తే, మరికొందరు పుట్టిన తర్వాత వైకల్యం , మానసిక వైకల్యం, ఇతర వ్యాధులకు గురవుతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన భవిత కేంద్రాల ద్వారా వారి మానసిక వైకల్యానికి చికిత్స అందించడంతో పాటు, వారిని అందరిలా తీర్చిదిద్దడంలో భాగంగా భవిత కేంద్రాల నిర్మాణం చేపట్టడం జరిగిందని, జిల్లాలో ప్రతి మండలానికి ఒక భవిత కేంద్రాన్ని నిర్మిస్తున్నా మని, మానసిక వికలాంగుల వికలాంగతను దృష్టిలో ఉంచుకొని వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం, వారి ప్రత్యేక అవసరాలు దృష్టిలో పెట్టుకుని మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నా మని తెలిపారు. గర్భధారణ సమయంలోనే కొన్ని లోపాలు ఉంటున్నాయని, మానసిక వైకల్యంతో పుట్టిన వారి మానసిక వికాసానికి చికిత్స చేయడం ఒక ఎత్తయితే, అసలు వారు ఇలాంటి మానసిక వైకల్యానికి గురి కాకుండా చూడాల్సి న బాధ్యత వైద్య ,శిశు సంక్షేమ శాఖల పై ఉందని అన్నారు. ఇందులో భాగంగా విద్యార్థి దశ నుండి విద్యార్థినులకు అన్ని విషయాలపై అవగాహన కల్పించాల్సి న అవసరం ఉందని అన్నారు. జూన్ 12 నుండి జిల్లా వ్యాప్తంగా ఒక షెడ్యూల్ ను స్పందించి ఈ షెడ్యూల్ ప్రకారం ఆశ ,అంగన్వాడీ, సైన్సు టీచర్లు పాఠశాలల్లోని విద్యార్థినిలకు అవగాహన కల్పించాలని చెప్పారు . శుక్రవారం లోగా జాబితా తయారు చేసి సమర్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆమె ఆదేశించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నల్గొండ, మిర్యాలగూడ డివిజన్ల లో సంభవించిన శిశు మరణాలపై కేసుల వారీగా సమీక్ష నిర్వ హించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, జిల్లా ఏరియా ఆస్పత్రిల కోఆర్డినేటర్ డాక్టర్ మాత్రు నాయక్

# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు: కలెక్టర్ ఇలా త్రిపాఠి



*పెద్దవూర జూన్ 4 ప్రభాత వార్త*

అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు .భూ భారతి చట్టం అమలులో భాగంగా ఈ నెల 3 నుండి 20 వరకు జిల్లాలోని అన్ని రెవిన్యూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతున్నదని, రైతులు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ సదస్సులో సాదా బైనామాలు, పెండింగ్ మ్యుటేషన్ లు, సక్సే షన్స్ విస్తీర్ణంలో తప్పొప్పుల సవరణ,భాగ పంపిణీ ,తదితర అన్ని రకాల సమస్యలు పరిష్కరించు కోవచ్చని, అందుకే ఈ సదస్సులను నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. రెవెన్యూ సదస్సులు నిర్వహించే విషయాలను రెవిన్యూ అధికారులు ప్రత్యేకించి తహసీల్దార్ ముందుగానే ఆయా గ్రామాలలో టాం, టాం వేయించి ప్రజలందరికీ తెలియ జేయాల్సిందిగా కోరారు . రెవెన్యూ సదస్సుల నిర్వహణ లో భాగంగా బుధవారం ఆమె నల్గొండ జిల్లా, పెద్దవూర మండలం వెలమ గూడ లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించడమే కాకుండా, వారితో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలకు పరిష్కారం, న వ మా ధ్ా నా ల న్ ం తెలియజేశారు. సుమారు 70 వరకు దరఖాస్తులు సమర్పించగా, వీటిలో సాదా బైనామాలు, పెండింగ్ మ్యుటేషన్లు , సక్సే షన్ల కరెక్షన్ ,భాగ పంపిణీ, శివాయ్ జమేదార్, పట్టా పాస్ బుక్ లో తప్పుల సవరణకు సంబంధించి ఎక్కువగా వచ్చాయి .సదస్సుకు వచ్చిన రైతులు, ప్రజలతో కలెక్టర్ మాట్లాడుతూ పాసుబుక్ లలో ఏవైనా తప్పులు ఉంటే సవరించుకోవచ్చుని ,చిన్నచిన్న పొరపాట్లను సరిదిద్దుకోవచ్చని తెలిపారు. లావుణి పట్టా భూములు పట్టా చేయడం కుదరదని, అదేవిధంగా ప్రభుత్వ భూములు కొన్న వారికి రెగ్యులరైజేషన్ చేయడం జరగదని, జిల్లా కలెక్టర్ పరిధిలో ఉన్న వాటిని మాత్రమే రెవెన్యూ సదస్సులలో పరిష్క రించడం జరుగుతుందని తెలిపారు. ఇనాం భూముల ఓ ఆర్సి, డాక్యుమెంట్లు లేని భూములు తదితర భూముల గురించి తెలిపారు. రైతులు తప్పనిసరిగా వారి భూమికి సంబంధించిన కాగితాలను కలిగి ఉంటే సులభంగా పట్టా అవుతుందని ,పట్టాలు పొందడం వల్ల రైతులకు ప్రభుత్వం నుండి వచ్చే లాభాలన్నింటినీ పొందవచ్చని, ప్రత్యేకించి రైతు బంధు, రైతు బీమా, బ్యాంకు రుణాలు వంటివి తీసుకోవచ్చని తెలిపారు. రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని వారికి సంబంధించిన భూ సమస్యలను పరిష్కరించు కోవాలని విజ్ఞప్తి చేశారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్ ,పెద్దవూర తహసిల్దార్ శ్రీనివాసరావు ,ఆర్ ఐ శ్రీనివాస్ రెడ్డి,హబీబ్ అలీ, తదితరులు ఈ సదస్సుకు హాజరయ్యారు .

# డిండి ఐ.టి.ఐలో ఖాళీ సీట్ల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

*డిండి, జూన్ 4, ప్రభాతవార్త*

ప్రభుత్వ ఐ.టి.ఐ డిండి / ఎటిసి లో కోప, డ్రాఫ్ట్స్ మెన్ సివిల్, ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, స్టెనోగ్రఫీ (ఇంగ్లీష్), వెల్డర్ మరియు కొత్త అడ్వాన్స్డ్ కోర్సులు అనగా మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మాన్యుఫ్యాక్చరింగ్, బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్ (మెకానికల్), ఆర్టిసన్ యూజింగ్ అడ్వాన్స్డ్ టూల్స్, అడ్వాన్స్డ్ దివిది మెసినింగ్ టెక్నిసియన్ మరియు మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ ట్రేడ్ల యందు మొదటి విడత సీట్ల భర్తీ కొరకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు డిండి ఐటిఐ ప్రిన్సిపాల్ వీరవల్లి రాధాకృష్ణ తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణులై, పద్నాలుగు సంవత్సరముల వయస్సు పైబడిన అడ్మిషన్ కొరకు జూన్ 21 వరకు దరఖాస్తు చేసుకోవలసిం దిగా కళాశాల ప్రిన్సిపాల్ వీరవల్లి రాధా కృష్ణ తెలిపారు. రిజిస్ట్రేషన్ కొరకు ఎస్ఎస్సి మెమో, 4 నుండి 10 తరగతి వరకు బోనఫైడ్, కుల ధృవీకరణ పత్రములు, ఈమెయిల్ ఐ.డి., ఫోన్ నెంబర్, మరియు ఫోటోతో ఇంటర్నెట్ లో దరఖాస్తు చేసుకోవలసిందిగా సూచించారు.

# వ్యాధులతో బాధపడేవారికి చికిత్స ద్వారా సహాయం చేసేందుకు ముందుకు రావాలి

### ఈసీఐఎల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ ను కోరిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ. ప్రభాతవార్త .జూన్ం 4** బుధవారం ఈసీఐఎల్ కి చెందిన చీఫ్ మెడికల్ ఆఫీసర్ వేణుబాబు, హెచ్ ఆర్ మేనేజర్ దుర్గా ప్రసాద్ లు జిల్లా కలెక్టర్ ను జిల్లా కలెక్టర్ చాంబర్లో కలిసి సామాజిక బాధ్యత కింద దివ్యాంగు లకు బ్యాటరీ ఆపరేటెడ్ మోటార్ సైకిళ్ళు, కృత్రిమ అవయ వాలు, వినికిడి యంత్రాలు, మూడు చక్రాల సైకిళ్ల వంటివి తాము పంపిణీ చేస్తున్నామని, నల్గొండ జిల్లాకు 100 బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిల్స్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ కు వివరించారు . దీనిపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ జిల్లాలో సుమారు 52 వేల మంది విభిన్న సామర్థ్యాలు (దివ్యాంగులు) కలిగిన వారు ఉన్నారని, ఇందులో గతంలో ఫ్లోరైడ్ వ్యాధికి గురైన వారితో పాటు, మానసిక వికలత్వం కలిగిన వారు



, నరాల బలహీనత ఉన్న వారు,700 మంది చిన్నారులు మానసిక వికలత్వంతో బాధపడుతున్న వారు అలాగే కదలలేని పరిస్థితిలో మంచానికే పరిమితమైన వారున్నారని తెలిపారు. దివ్యాంగులకు బ్యాటరీ ఆపరేటెడ్ సైకిళ్ల తో పాటు, సీటీ స్కాన్, ఎంఆర్ స్కానింగ్ యంత్రాలు, అవసరమైన ఐ ఈ సి మెటీరియల్, అలాగేచికిత్స కు సంబంధించిన సహాయాన్ని చేయాలని కోరారు .దేవరకొండ, మిర్యాలగూడ లలో మారుమూల గిరిజన ప్రాంతాలు ఎక్కువగా ఉన్నాయని , ఇక్కడి ప్రజలువైద్యానికై అటవీ ప్రాంతం నుండి దేవరకొండ ,మిర్యాలగూడ, నల్గొండ లకు రావాల్సి న వస్తున్నదని,లంబాడ ,చెంచు గూడెంలలో సహాయం అవసరం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఎంతోమంది యుక్తవయసు బాలికలు జిల్లాలో రక్తహీనతతో బాధ పడుతున్నారని, రక్తహీనతను తగ్గించేందుకు వారిని చైతన్యవంతులను చేసే విషయంలో ఐ ఈ సి సామాగ్రిని అందిస్తే బాగుంటుందని చెప్పారు. ఇందుకు చీఫ్ మెడికల్ ఆఫీసర్ వేణుబాబు స్పందిస్తూ దివ్యాంగుల అవసరాలపై ప్రత్యేకంగా ప్రతిపాదనలు రూపొందించి తమకు సమర్పించాలని ,గతంలో ఇతర జిల్లాలలో రక్తహీనతను తగ్గించేందుకు తాము కృషి చేశామని, బేస్ లైన్ సర్వే చేసిన తర్వాత రిపోర్ట్ ను సమర్పిసా్తమని తెలిపారు .ఈ సమావేశంలో సిడిపిఓ హరిత, జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయం ప్రోగ్రాం అధికారి నాగిరెడ్డి తదితరులు హాజరయ్యారు

# మండల బిజెపి శాఖ ఏకగ్రీవ ఎన్నిక

**.చింతపల్లి, జూన్ 4 ప్రభాత వార్త:** మండల బిజెపి శాఖ ఎన్నికల కమిటీని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, మండల పార్టీ అధ్యక్షుడు సముద్రాల నగేష్ తో కలిసి బుధవారం ప్రకటించారు. మండల బిజెపి ఉపాధ్యక్షులుగా గొట్టి పర్వతాలు, కేతావత్ సతీష్ నాయక్, క్రాంతి రెడ్డి, కొడిదాల శీను, ప్రధాన కార్యదర్శులుగా ఎన్నం శేఖర్, గొడుగు శ్రీనివాస్ యాదవ్, కార్యదర్శులుగా మాదారం శ్రీరాములు,గుర్రం ధనలక్షి ్మ, ముడిగ పార్వతమ్మ, నిమ్మ నరసింహా, కోశాధికారిగా పున్న లావణ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. కమిటీతో పాటు 30 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందని వారన్నారు. మండల కమిటీ లో ఉన్న సభ్యులంతా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.



# నల్లబెల్లి లో వెలిసిన విద్య కుసుమం సింధూజ

**జేఈఈ అడ్వాన్స్ లో గురుకుల విద్యాసంస్థల్లో స్టేట్ సెకండ్ ర్యాంకు.**
**ఆల్ ఇండియా ఎస్సీ కేటగిరీలో 336 ర్యాంక్**
**చదువుకు పేదరికం అడ్డు కాదని నిరూపించిన సింధు**
**అభినందించిన గురుకుల విద్యాసంస్థల సెక్రటరీ వర్షిని ఐఏఎస్.**





**వరంగల్ కలెక్టరేట్ జూన్ 4 ప్రభాతవార్త:** వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామానికి చెందిన గోలి సింధూజ సోమవారం వెలుబడిన జేఈఈ ఫలితాల్లో ఐఐటి ఆల్ ఇండియా లో 12763 ర్యాంక్ సాధించగా, సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల కళాశాలలన్నింటిలో రాష్ట్రంలోనే రెండో ర్యాంకు సాధించారు. అలాగే ఐఐటి ఆల్ ఇండియా ఎస్సీ కేటగిరిలో 336 ర్యాంకు సాధించడంతో కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలు విద్యా బోధన అందిస్తున్నాయని నిరూపించింది ఈ నిరుపేద విద్యార్థిని సింధుజ. ఈమె ప్రాథమిక విద్య ఒకటవ తరగతి నుండి 3వ తరగతి వరకు ఆర్డిఎఫ్ కల్లెడ. 4వ తరగతి విద్యోదయ హై స్కూల్ స్టేషన్ నెక్కొండ 5వ తరగతి నుండి పదవ తరగతి వరకు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పర్వతగిరి. ఇంటర్ ఎంపీసీ సీఎంవోఈ మడికొండ లో పూర్తి చేశారు. తల్లిదండ్రుల నేపథ్యం గోలి బాబు ప్రైవేట్ స్కూల్ టీచర్ తల్లి కవిత దినసరి కూలీ. బాబు 1989 నుండి 2015 వరకు వర్ధన్నపేట, పర్వతగిరి మండలాల్లోని పేద విద్యార్థులకు మ్యాథమెటిక్స్ ట్యూషన్ చెప్పి, ఎందరో విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దిన పేరు ప్రఖ్యాతులు ఉన్న వ్యక్తి. నాడు పాలిటెక్నిక్ పూర్తి చేసి, డిగ్రీ లో బీఎస్సీ (మ్యాథ్స్) హెచ్ పి టి పూర్తి చేశారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల ప్రభుత్వ ఉద్యోగాన్ని పొందలేకపోయారు. అది గ్రహించిన సింధుజ తన తండ్రి ఆశయాన్ని నెరవేర్చాలనే తపనతో కృషి పట్టుదలతో కష్టపడి చదివితే పేదరికాన్ని జయించవచ్చునే సంకల్పంతో ఎలాంటి శిక్షణ లేకుండా జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో తన ప్రతిభను చాటుకున్నట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. అంతేకాకుండా గురుకుల విద్యాసంస్థల విద్యార్థిని విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్ లో అత్యుత్తమ ఫలితాలను సాధించారన్న సమాచారం తెలుసుకున్న గురుకుల విద్యాసంస్థల సెక్రటరీ అలుగు వర్షిని ఐఏఎస్ జాయింట్ సెక్రెటరీ సక్రు నాయక్ స్పెషల్ ఆఫీసర్ భూమయ్య సెంట్రల్ సోషల్ వెల్ఫేర్ కోఆర్డినేటర్ కిషోర్ లు బుధవారం హైదరాబాద్ సెక్రటేరియట్ లోని తన ఛాంబర్ లో స్టేట్ రెండవ ర్యాంకు సాధించిన సింధుజాను ఆమె తల్లిదండ్రులు కవిత బాబులను అభినందించారు. వారి ఉన్నంత విద్యకు ప్రభుత్వం తరఫున అందవలసిన సహాయ సహకారాలను అందించడం కృషి చేస్తామని తెలిపారని సింధుజ తండ్రి బాబు తెలిపారు.

# డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్ర వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**హాజరైన ప్రొఫెసర్ .ఉద్యమ నేత కవ్వా లక్ష్మారెడ్డి...**
**ద్యగాల సారయ్య**



**ప్రభాత వార్త ఎల్కతుర్తి** ఎల్కతుర్తి మండల కేంద్రంలో నీ స్థానిక ఐకెపి భవనం లో వాల్ పోస్టర్ ను ఆవిష్కరించి నట్లు వారు తెలిపారు ముఖ్య అతిథులుగా హాజరైన ప్రొఫెసర్ కవ్వ లక్ష్మారెడ్డి హుస్నాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి ద్యాగల సారయ్య . హాజరై వారు మాట్లాడుతూ గత ఏప్రిల్ 21 న మాణిక్య పూర్ గ్రామంలో ప్రారంభమైన డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్ర లో ముఖ్యఅతిథిగా హాజరై న ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరాం పోరు యాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందనీ అన్నారు అక్కడినుండి సైదాపూర్ ,చిగురుమామిడి , అక్కన్న పేట మండలాలు పూర్తిచేసుకుని ఎల్కతుర్తి మండల కేంద్రములో పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింద నీ అన్నారు.మండలములోని అన్ని గ్రామాలలో విచ్చలవిడిగా డ్రగ్స్ గంజాయి . మద్యానికి ,బెల్టు బెల్ట్ షాపులు కారణం కావచ్చు కానీ షాపులకు ,అంబార్, గుట్కలకు బానిసలై విద్యార్థుల జీవితాలు నాశనం చేసుకుంటున్నార నీ అదేవిధంగా ఆన్లైన్ గేమ్లు లోన్లు ,బెట్టింగ్స్, ఆడుతూ ,మద్యం మత్తులో విద్యార్థులు హత్యలు, ఆత్మహత్యలు హత్యాచారాలు చేస్తూ అసాంఘిక కార్యకలాపాలు అలవాటపడి. వారి యొక్క జీవితాలను నాశనం చేసుకుంటున్నార నీ అన్నారు డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలన పోరు యాత్ర కార్యక్రమం జేఏసీ మరియు మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుంద నీ ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జేఏసీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి, హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కోఆర్డినేటర్ ద్యాగల సారయ్య, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, ఎలుకతుర్తి మండల ఎ పి ఎమ్ రవీందర్, హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ నాయకురాలు కోడూరి శ్రీదేవి, అక్కన్నపెట్ మండల జేఏసీ ఇంచార్జ్ వేముల జగదీష్, హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ బాధ్యులు తాళ్లపెల్లి జగన్, తాళ్ల పెల్లి ప్రభాకర్, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చేరాలు, తెలంగాణ అంబేద్కర్ సంఘం హనుమకొండ జిల్లా కో కన్వీనర్ సాతూరి రాజమౌళి, తెలంగాణ అంబేద్కర్ సంఘం హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షుడు సాతురి చంద్రమౌళి, సీసీలు శ్రీనివాస్ ,హైమావతి, వివో ఏలు కవిత ,కల్పన, అంగన్వాడీ టీచర్లు శోభ విజయ , ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# రేషన్ షాప్ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

రేషన్ షాపుల ద్వారా సకాలంలో వినియోగదారులకు రేషన్ బియ్యం ఇతర వస్తువులు పంపిణీ చేయాలని ఎప్పటికప్పుడు సంబంధిత రికార్డులను నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. బుధవారం వరంగల్ మండలంలోని ఏనుమాముల భూభారతి గ్రామసభలో పాల్గొని తిరిగి వెళుతున్న క్రమంలో వరంగల్ మండలంలోని బాలాజీ నగర్ లో చౌక ధరల దుకాణం వద్ద ఎక్కువ మంది గుమ్మిగూడి ఉనట్లు గమనించిన కలెక్టర్ వెంటనే తన వాహనాన్ని ఆపి బాలాజీనగర్ రేషన్ షాప్ ను తనిఖీ చేశారు. ఎండాకాలం దృష్ట్యా వినియోగదారులకు ఇబ్బందులు కలుగకుండా వారి సౌకర్యార్థం ప్రతిరోజు 15 చొప్పున టోకెన్లు ముందుగానే అందజేసి క్రమ పద్ధతిలో బియ్యం, ఇతర వస్తువులు పంపిణీ చేయాలని డీలర్ ను కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం 3 నెలల బియ్యం ఒకేసారి అందిస్తున్న నేపథ్యంలో బయోమెట్రిక్ ద్వారానే రేషన్ పంపిణీ జరగాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వినియోగదారులతో నేరుగా మాట్లాడుతూ రేషన్ సక్రమంగా అందుతున్నదా అని అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం నాణ్యతను పరిశీలించారు. పేదవారికి కూడా సన్న బియ్యం పంపిణీ చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం సన్న బియ్యం కార్యక్రమం పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నదని, పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరిగితే కఠిన చర్యలు తప్పవని రేషన్ డీలర్ ను హెచ్చరించారు. షాప్ కు సంబంధించిన స్టాక్ వివరాలు బోర్డులు, ఫ్లెక్సీల ద్వారా ప్రజలకు కనిపించే విధంగా ప్రదర్శించాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.



## నేరాలు-దారుణాలు

# అనుమతి లేని షాహిన్ హై స్కూల్ ను సీజ్ చేయాలి

**ఏ ఐ ఎఫ్ డి ఎస్, ఏ.ఐ.ఎస్.బి , ఏ.ఐ.ఎస్ ఫ్ . ఎస్.ఎఫ్. ఐ,.విద్యార్థి సంఘాల నేతల డిమాండ్**



**వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త** వరంగల్ నగరంలో అనుమతి లేని షహీన్ హై స్కూల్ ని సీజ్ చేసి యాజమాన్యంపై చట్టరీత్యా క్రిమి కేసు నమోదు చేయాలని అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం వరంగల్ మండల విద్యాశాఖ అధికారి అశోక్ కుమార్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా గడ్డం నాగార్జున మాట్లాడుతూ అనుమతి లేకుండా ప్రజలకు మభ్యపెడుతూ నగర నడిబొడ్డున షాహిన్ హై స్కూల్ పేరుతో అనుమతి లేకుండా స్కూల్ ను స్థాపించి లక్షల రూపాయల ఫీజులు దోచుకుంటున్న కాని విద్యాశాఖ అధికారులు చూసి చూడకుండా నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్నారని షాహిన్ హై స్కూల్ యాజమాన్యానికి పరోక్షంగా సహకరిస్తున్నారని ఆరోపించారు తక్షణమే అనుమతి లేకుండా స్థాపించిన ఈ పాఠశాలను సీజ్ చేయాలని , అనుమతి లేని ఈ షాహిన్ హై స్కూల్లో విద్యార్థులు అడ్మిషన్ తీసుకొని మోసపోవద్దని వారు విద్యార్థులకు సూచించారు, ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శరత్ ఏఐఎస్బి జిల్లా కార్యదర్శి రోహిత్ ప్ర ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ హరీష్తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య విధానం చేపట్టాలి

**అంబేద్కర్ సంఘం నియోజకవర్గ నాయకులు గొర్రె థామస్...**



**ప్రభాత వార్త ఎల్కతుర్తి.** మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జూన్ 12న పాఠశాలలో పున: ప్రారంభలో భాగంగా విద్యార్థులను మెరుగైన విద్యా విధానాన్ని ఏర్పాటు చేయాలని అంబేద్కర్ సంఘం హుస్నాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గొర్రె థామస్ అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్. ప్రభుత్వ హాస్టల్లో గురుకులాల్లో సాంఘిక సంక్షేమ మరియు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు మెరుగైన విద్యా విధానంతో పాటు టాయిలెట్లు బాత్ లు మొదలైనవిసరి చెయ్యాలని విద్యార్థులకు ఎలాంటి లోటూ లేకుండా వసతులు కల్పించాలని అన్నారు బ్లాక్ బోర్డులు పాఠశా లాలు పున ప్రారంభం కాకముందే ముందుగా పాఠ్యపుస్తకాలు ముందుగానే అందుబాటులో నే ఉంచాలని విద్యార్థులకు ప్రభుత్వము అందించాలని ఈ సందర్భంగా అన్నారు మండల విద్యాధికారి అందుబాటులో ఉండి ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు అధ్యాపకుల పట్ల శ్రద్ధ వహించి పర్యవేక్షణ చేయ్యాలని ఈ సందర్భంగా అన్నారు.. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# అన్ని గ్రామాలలో భూభారతి సదస్సులను నిర్వహించాలి

చొప్పదండి ప్రభాతవార్త,

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులను అన్ని గ్రామ పంచాయతీలలో నిర్వహించాలని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యువజన విభాగం ఇన్చార్జి మాజీ మండల శాఖ అధ్యక్షులు బంధారపు అజయ్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు రెవెన్యూ గ్రామ పరిధిలో నిర్వహిస్తే మిగిలిన గ్రామాల ప్రజలు ఇబ్బందుల గురవుతారని అన్ని సమస్యలు చెప్పుకునే అవకాశం వారికి రాదని గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహిస్తేనే వారి సమస్యలు చెప్పుకునేందుకు వీలవుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని చెప్పుకునే ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని కోరారు

# ప్రజలకు అందించిన సేవలకు ధన్యవాదాలు

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**12 మంది ఉద్యోగుల రిటైర్మెంట్**

**ప్రస్థానం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్**

*ఖమ్మం, జూన్ 04, ప్రభాత వార్త :*

దశాబ్దాల కాలంగా ప్రజలకు నిర్విరామంగా వివిధ దశలలో సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లో మే నెలలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పదవి విరమణ పొందిన 12 మంది ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన ప్రస్థానం కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. మే నెలలో ఖమ్మం జిల్లాలో అటవిశాఖలో పనిచేసిన జి. గురువయ్య, వైద్యశాఖలో వివిధ హోదాలో పనిచేసిన యం. మోహన్, జి. ఉమాదేవి, ఎన్. వసంత, వై. సరస్వతి, సిహెచ్. రాజ కొమురమ్మ, పంచాయతీరాజ్ శాఖలో పనిచేసిన టి. నాగేశ్వరరావు, వై.వి. రమణ, వంట సిబ్బందిగా సేవలు అందించిన జి. అప్పమ్మ పశుసంవర్ధక శాఖలో యండి. రఫీ అహ్మద్ ప్రభుత్వ విధులలో పనిచేసి పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ..పదవి విరమణ పొందుతున్న ఉద్యోగుల



ప్రస్థానం వివరాలను ఆరా తీశారు. ఉద్యోగం రాక ముందు ఏం చేశారు, ఉద్యోగం ఎలా వచ్చింది? ఎక్కడెక్కడ చేశారు, విధి నిర్వహణలో సాధించిన ఘనతలు, మంచి జ్ఞాపకాలు, కుటుంబ నేపథ్యం, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. దశాబ్దాల కాలంగా ప్రజలకు సేవలు అందించి నేడు పదవి విరమణ పొందిన ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలియ జేశారు. పదవి విరమణ పొందిన వారు వారి విధుల పట్ల మంచి మార్పు తీసుకుని వచ్చారని, మంచి సేవలను చిత్తశుద్ధితో కృషి చేశారని కలెక్టర్ తెలిపారు. పదవి విరమణ పొందిన ప్రతి ఉద్యోగి గత 25 నుంచి 30 సంవత్సరాలుగా ప్రభుత్వం ద్వారా ప్రజలకు సేవలు అందించారని, నిర్విరామంగా పని చేసిన ప్రతి ఒక్కరికి కలెక్టర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ లభిస్తుందని, ప్రస్తుతం పరిపాలనలో మనకు గట్టి పునాది ఉందంటే, మన పూర్వీకులు చేసిన కష్ట ఫలితమని అన్నారు. ప్రతి నెలా పదవి విరమణ పొందే సిబ్బందికి మన జిల్లాలో ఘనంగా వీడ్కోలు పలకడంతో పాటు వారి అనుభవాలను ముందు తరాల సిబ్బందికి అందించేందుకు చర్యలు తీసుకుంటున్నా మని అన్నారు. పదవి విరమణ పొందిన వారు వారి యొక్క అనుభవాలను వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు చాలా కష్ట పడేవారని, ఆ రోజులలో ప్రభుత్వ వైద్యం మాత్రమే అందుబాటులో ఉండేదని, అధికంగా కేసులు వచ్చినప్పటికీ విసుగు చెందకుండా మంచి సేవలు అందించే వారని, వారితో కలిసి పనిచేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఉద్యోగు లను ప్రోత్సహిస్తూ చేసే పనికి ఎప్పటి కప్పుడు ప్రశంసిస్తూ ఉత్సాహంగా పనిచేసేలా చేశారని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ పదవి విరమణ పొందిన వారిని కుటుంబ సభ్యులతో కలిపి ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. అంతకుముందు కలెక్టర్, ఖమ్మం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పిడి గా 2008 నుండి 2012 జులై వరకు పనిచేసి పదవీ విరమణ పొందిన బి. రమాదేవితో ప్రత్యేకంగా వారి ఉద్యోగ ప్రస్థానం గురించి ప్రశ్నలు, వారి ఉద్యోగ జీవితంలో ఎదుర్కొన్న ఆటుపోట్ల గురించి తెలుసుకొని, వారితో అధికారులు, ఉద్యోగులకు స్ఫూర్తి ని అందించారు. జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డివైఎస్ఓ సునీల్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, కలెక్టరేట్ ఏవో అరుణ, సీనియర్ అసిస్టెంట్ వెంకన్న, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అనుమతుల పేరిట అక్రమం..!!?

**అడ్డగోలుగా అనుమతులిచ్చారు..**

**ఆవైపు కన్నెత్తి చూడకుండా ఉన్నారు**

**తవ్వుకున్నోళ్ళకు**

**తవ్వుకున్నంత మట్టి**

**నీటిపారుదల శాఖ**

**అధికారుల తీరుతో**

**పాలేరు రిజర్వాయర్ కు**

**పొంచి ఉన్న ముప్పు**

**తనకు**

**సరిపోయినంక..ఊర్లో ట్రిప్పుల లెక్క విక్రయం**

**ఇదేమని అడిగితే నేను పొలిటికల్ లీడర్ను**

**బిల్డింగ్ నిర్మాణానికి అనుమతులు లేకుండా...**

**అధికారులు మట్టి తరలించడానికి ఎలా**

**అనుమతులిచ్చారో..**

**మిస్టరీగా మారిన మిలియన్ డాలర్ల ప్రశ్న..?**

**కలెక్టర్ విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలంటున్న**

**మండల ప్రజలు**



*కూసుమంచి, జూన్ 4 (ప్రభాతవార్త) :*

అధికారులు అనుమతులిచ్చారని చెబుతూ పెద్దఎత్తున మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలం పాలేరు రిజర్వాయర్ నుంచి నిత్యం అక్రమ తవ్వకాలు సాగుతున్నాయి. నీటిపారుదలశాఖ నుంచి కొన్ని ట్రాక్టర్ల మట్టి తీసుకునేందుకు అనుమతులు తీసుకొని వాటిమీదే రోజులతరబడి వందలట్రక్కుల మట్టిని తీసుకెళుతున్నారు. అక్కడనుంచి తరలలిస్తున్న మట్టి కూడా ఇంతవరకు అనుమతులు కూడా రాని ఓ కళ్యాణమండపం (కమర్షియల్ బిల్డింగ్) నిర్మాణానికి తరలిస్తుండడంతో అధికారులు ఎంత గాఢనిద్రలో ఉన్నారో ఇట్టే అర్థమవుతుంది. మట్టి తోలేందుకు అనుమతులు ఇవ్వాలంటే ఆ మట్టి ఎక్కడకు తరలిస్తున్నారు, ఏసమయంలో తోలాలి, చెరువులో ఎంత లోతు వరకు తోడాలి, ఎంత వెడల్పు, అనేది పక్కాగా అధికారులు దగ్గరుండి మార్కింగ్ చేసి పర్యవేక్షి ంచాలి. కానీ పాలేరు రిజర్వాయర్ నుంచి మట్టి తరలించడానికి అనుమతులు ఇచ్చిన అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి కూడా చూడకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక ఆంతర్యం ఏమిటో అంతుచిక్కని ప్రశ్న.. మట్టి తరలించడానికి అక్రమంగా తీసుకున్న అనుమతులు చూపించి వందల ట్రక్కుల మట్టి తరలించడంతో మండల ప్రజలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నేను పొలిటికల్ లీడర్ను...తాను అధికార పార్టీ నాయకున్నని, అధికారులు, గ్రామస్తులు ఎవరైనా నామాట వినాల్సిందేనని మట్టి తరలించే వ్యక్తి బహిరంగంగా ప్రకటించుకోవడం మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. పాలేరు నియోజకవర్గం రాష్ట్ర మంత్రి వర్గంలోనే అత్యంత ప్రాధాన్యత కలిగిన శాఖలకు ప్రాతినిధ్యం వహిస్తూ, తనకంటూ ఓ ప్రత్యేకత ముక్కుసూటి వ్యక్తిగా పేరు ఘడించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనేక వేదికలపై అధికారులు నియమనిబంధనలకు వ్యతిరేకంగా ఎవరు వ్యవహరించినా ఉపేక్షి ంచేది లేదని చెబుతున్నా కూసుమంచి మండలంలో మాత్రం అధికారులు పెడచెవిన పెడుతున్నారనేది నాయకన్ గూడెంలో అనుమతులు రాని, అందునా కుంటలో కడుతున్న ఓ కళ్యాణమంటపానికి మట్టి తోలేందుకు అనుమతులివ్వడం దేనికి సంకేతమో అర్థంకాని ప్రశ్నగా నిలుస్తుంది. అధికారులపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలి..చెరువు శిఖంలో కమర్షియల్ బిల్డింగ్ నిర్మిస్తున్న వ్యక్తికి కనీసం ఎఫ్టీఎల్ (ఫుల్ ట్యాంక్ లెవల్) తేల్చకుండా నీటిపారుదల శాఖ అధికారులు, ఓ చెరువును పూడ్చడం కోసం మరో చెరువునుంచి మట్టి తోలేందుకు అనుమతులు ఇవ్వడం పట్ల జిల్లా కలెక్టర్ వెంటనే క్షేత్ర సందర్శన చేసి, విచారణ చేపట్టి అడ్డగోలుగా అనుమతులు ఇచ్చిన డీఈ, ఈఈలపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఖమ్మం బాలిక అరుదైన రికార్డు

*ఖమ్మం విద్యా విభాగం జూన్4, ప్రభాత వార్త:*





ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ కోసం స్థానిక ఇల్లందు క్రాస్ రోడ్డు లో భవిష్య ఆర్ట్ క్లాసెస్ నిర్వాహకురాలు బండి మహితా రెడ్డి 5 గంటలకు గాను 4.50 నిమిషాల వ్యవధిలో 30 చిత్రపటాలను చిత్రించి అరుదైన ఘనతను సాధించేందుకు ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారికి సమర్పించారు. ఈ రికార్డుని ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు అంగీకరించారు ఖమ్మానికి చెందిన బండి మహిత ఈ యొక్క విజయాన్ని సాధించడం పట్ల భవిష్య మెడికల్ అకాడమీ చైర్మన్ బండి రాంరెడ్డి, పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

## రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

*కొత్తగూడెం, జూన్ 4 ప్రభాతవార్త:*



భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తులు అందజేసిన వెంటనే భూ సమస్యలు పరిష్కారం చేస్తామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పేర్కొన్నారు. జూన్ 20 వరకు నిర్వహించు రెవిన్యూ సదస్సు లలో భాగంగా లక్షి ్మదేవిపల్లి మండలం బంగారు చిలక గ్రామంలో నిర్వహిస్తున్న భూ భారతిలో భూ సమస్యలపై రైతులు ఇచ్చిన దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈ రెవెన్యూ సదస్సులో భూ రికార్డులలో పేర్ల తప్పులు, భూమి విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్‌బిలో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించి భూ భారతి కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపడుతారన్నారు. అలాగే నిర్దేశిత గడువు లోపు భూములు పరిష్కరిస్తారన్నారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తహసీల్దార్‌ను అదేశాంచారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట కొత్తగూడెం ఆర్డీవో మధు, లష్మిదేవిపల్లి తాసిల్దార్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## భద్రకాళి చెరువు మత్తడి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

ప్రభాత వార్త సుబేదారి

: భద్రకాళీ చెరువు మత్తడి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సాగునీటి పారుదల శాఖ అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. బుధవారం హనుమకొండ కాపువాడ సమీపంలోని భద్రకాళి చెరువు మత్తడి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. భద్రకాళి చెరువు అవుట్ ఫ్లో స్ట్రక్చర్ నిర్మాణ పనుల పురోగతి గురించి సాగునీటి పారుదల శాఖ డిఈ మధుసూదన్ రెడ్డి, ఏఈ వేణుగోపాల్ జిల్లా



కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భద్రకాళి చెరువు అవుట్ ఫ్లో స్ట్రక్చర్ నిర్మాణ పనుల్లో మిగతా పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ నాయబ్ తహసిల్దార్ రంజిత్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వార్తకు స్పందించిన మున్సిపల్ అధికారులు

జూన్ 4, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:ఇటీవల వార్తా పత్రికలో మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా కంపు కొడుతున్న హనుమకొండ ఆర్టీసి బస్టాండ్ అనే వార్తకు స్పందించిన చీఫ్ మున్సిపల్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ రాజారెడ్డి తన బృందంతో హనుమకొండ బస్టాండ్ కి వచ్చి బస్టాండ్ టాయిలెట్ డ్రైనేజీ నుండి దుర్గంధం నీరు బయటకు రావడంతో బస్టాండ్ ఆవరణ మొత్తం దుర్గంధంతో భరించలేని వాసన గమనించారు. ప్రతినిత్యం హనుమకొండ బస్టాండ్ కు వచ్చే వేలాదిమంది ప్రయాణికులు ఇబ్బందులను కూడా గమనించారు. దుర్గం దానికి ప్రధాన కారణం బస్టాండ్ వెలుపల రోడ్ లో ఉన్న డ్రైనేజీ సిస్టంలో నీరు ఆగిపోవడం, దానితోపాటు బస్టాండ్ లో ఉన్న హనుమకొండ ఆర్టిసి క్యాంటీన్ నీరు కొంత క్యాంటీన్ వెనుక భాగం లో ఆగిపోవడం రెండు కారణాలవల్ల దుర్గంధం బయటికి వస్తుందని రాజారెడ్డి తెలిపారు. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి మూడు రోజులలో బస్టాండ్ వెలుపల మొత్తం డ్రైనేజీ సిస్టం మొత్తాన్ని క్లియర్ చేస్తానని ఆర్టీసీ అధికారులకు ఆయన హామీ ఇచ్చారు. ఆర్టీసీ అధికారులు కూడా బస్టాండ్ లోపల ఉన్న హోటల్ నుండి వచ్చే నీటి డ్రైనేజీ నీ క్లియర్ చేయిస్తామని తెలిపారు. బస్టాండ్



క్యాంటీన్ వారికి నోటీస్ ఇచ్చి వారికి మున్సిపల్ అధికారులు 5000 రూపాయలు ఫైన్ వేయటం కూడా జరిగింది. అంతేకాక నిత్యం రద్దీగా ఉండే బస్టాండ్ వెలుపల రోడ్డు ను అనుకొని నిబంధనలకు విరుద్ధంగా నిర్మించుకున్న రోడ్డు ప్రక్కన దుకాణాల ను వెంటనే తొలగించాలని దుకాణాల వారికి చీఫ్ మున్సిపల్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ తెలియజేశారు. నిబంధనలకు విరుద్ధంగా రోడ్డు పక్కన నిర్మించిన షాపుల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ శానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్, ఏ ఈ హరికుమార్, మున్సిపల్ జవాన్ తో పాటు ఆర్టీసీ వరంగల్ 1 డిపో మేనేజర్ అర్పిత, హనుమకొండ డిపో మేనేజర్ ధరమ్ సింగ్, డిప్యూటీ ఇంజనీర్ ఆంజనేయులు, బస్టాండ్ స్టేషన్ మేనేజర్ ఏపీ కుమార్‌పాల్గొన్నారు.

## పింగిలి మహిళా కళాశాల అడ్మిషన్ కరపత్రం విడుదల చేసిన పశ్చిమ ఎమ్మెల్యే

ప్రభాత వార్త హనుమకొండ విద్యా విభాగం జూన్ 4 :

స్థానిక పింగిళి ప్రభుత్వ మ హిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి)



హనుమకొండ విద్యా ర్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నదని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.పింగిళి కళాశాల 2025 26 అడ్మిషన్ కరపత్రాన్ని ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించి మాట్లాడారు.కళాశాలలోని సైన్సు ,ఆర్ట్స్,కామర్స్ మొదలైన అన్ని విభాగాలలో బోధనను అందిస్తున్న అధ్యాపకులకు నెట్, సెట్, ఎంఫిల్, పి హెచ్ డి మొదలైన విద్యార్హతలు మరియు దశాబ్దాల సుదీర్ఘ బోధనానుభవం ఉండటం వలన నాణ్యమైన విద్యను విద్యార్థినులకు అందిస్తున్నారనీ, కళాశాలలో విద్యార్థినులకు అన్ని రకాల వసతులు, అత్యాధునిక బోధన అందిస్తున్న పింగిళి కళాశాలలో విద్యార్థినులు చేరి తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్ట్ నెంట్ ప్రొఫెసర్ బి.చంద్రమౌళి మాట్లాడుతూ కళాశాలలో బి.ఏ, బి.కాం, బి.బి.ఎ, బీఎస్సీ లైఫ్ సైన్స్, బి.ఎస్సీ ఫిజికల్ సైన్స్ కోర్సులలో పాటు ఈ విద్యా సంవత్సరములో ప్రస్తుత కాలాని అనుగుణంగా డిగ్రీలో రెండు కొత్త కోర్సులు ప్రారంభించా మన్నారు.బి.ఎస్సీ లో హెల్త్ కేర్ మేనేజ్మెంట్, బి.కాం లో ఈ కామర్స్ ఆపరేషన్ కోర్సులు విద్యార్థినులకు అందుబాటులో ఉన్నాయన్నారు . కావున ఇంటర్ పాసైన విద్యార్థినులు కళాశాలకు వచ్చి దోస్త్ ద్వార ఉచితంగా అడ్మిషన్ పొందవచ్చని తెలిపారు.

## . ప్రభుత్వం విద్య సంస్థలల్లో సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

జూన్ 4, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:బుధవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా డిఈఒ జ్ఞానేశ్వర్ కి ప్రభుత్వ విద్యా సంస్థలల్లో సమస్యలను వెంటనే పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా పిడిఎస్యు ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ విద్య సంస్థల్లో పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించాలని, విద్యార్థులు లేరని సాకుతో 2000 ప్రభుత్వ పాఠశాలలో మూసివేయాలని ప్రభుత్వం పునుకుంటుందని ఇలాంటి ఆలోచన లను మానుకోవాలని, అలాగే కార్పొరేటర్ ప్రైవేట్ పాఠశాలలో యజమాన్యాలు ముందస్తు అడ్మిషన్లు చేస్తూ విచ్చలవిడిగా పాఠశాలలు నెలకొల్పుతున్నారు అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు, వీరిమీద చర్యలు తీసుకోవాలని కోరుతూ, విద్య హక్కు చట్టం అమలు చేయాలని,ప్రతి పాఠశాలలో చట్ట ప్రకారం పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత అడ్మిషన్లు ఇచ్చేలాగా కార్పొరేట్ ప్రైవేటు ప్రతి విద్యా సంస్థల్లో చర్యలు తీసుకోవాలని, కార్పొరేట్ ప్రవేట్ విద్యాసంస్థలలో ఫీజు నియంత్రణ కొరకు ఈ ఏడాది ఫీజు నియంత్రణ పై చర్యలు తీసుకోవాలి అని డిఈఓ ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా కమిటీ సభ్యులు ప్రకాష్, రాజేష్, అనిల్ పాల్గొనడం జరిగింది.

## మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు ని కలిసిన ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

జూన్ 4, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :మాజీ



మంత్రివర్యులు, సిద్దిపేట శాసనస భ్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు ని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు శ్రీ దాస్యం వినయ్ భాస్కర్ కలిశారు. హైదరాబాద్ నానక్ రామ్ గూడ లోని హరీష్ రావు ఇంటి వద్ద బుధవారం రోజున మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పూల బొకే ఇచ్చి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## నాసిర్ మరణము చాలా బాధాకరమైన

ప్రభాతవార్త సుబేదారి:



బుధవారం రోజు సాయంత్రం హనుమకొండ జేఎన్ఎస్ బాల్ బ్యాడ్మింటన్ గ్రౌండ్స్ లోని సీనియర్ క్రీడాకారులు మహమ్మద్ నాసిర్ యొక్క సంతాప సభలో యంగ్ స్టార్ జట్టు సీనియర్ క్రీడాకారులు రిటైర్డ్ ఎమ్మార్వో రవీందర్ ప్రొఫెసర్ ఎర్రగడ్డ స్వామి కొమురారెడ్డి సుదర్శన్ మల్లారెడ్డి పాల్గొని నాసిర్ తో గడిపిన క్షణాలు మధురస్మృతులను గుర్తు చేసుకుని జూనియర్ క్రీడాకారులకు నాసిర్ యొక్క మెలకువలు వివరించి పాత జ్ఞాపకాలను తోటి క్రీడాకారులతో పంచుకున్నారు ఈ కార్యక్రమంలో నాసిర్ యొక్క ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో జేఎన్ఎస్ బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు క్రీడాభిమానులు పాల్గొని నాసిక్ సాబ్ కి నివాళులర్పించారు

## అమరవీరుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని బీసీ ఎస్సీ ఎస్టీ కార్యవర్గం డిమాండ్

జూన్ 4, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

ఉమ్మడి వరంగల్ జిల్లా లోని బీసీ ఎస్సీ ఎస్టీ కార్యవర్గము అన్ని జిల్లాల కేంద్రాలలో అమరవీరుల స్థూపాల ముందు నిరసన తెలియజేశారు. హనుమకొండ అమరవీరుల స్థూపం వద్ద నిరసన తెలియజేస్తూ తెలంగాణ సాధనలో అనేకమంది బీసీ ఎస్సీ ఎస్టీ సభ్యులే అమరులై తెలంగాణను సాధించుకున్నాము. తెలంగాణ ప్రభుత్వము ఈరోజు వరకు కనీసము అమరవీరుల కుటుంబాల కు ఎలాంటి సహాయ సహకారాలు అందించ కుండా ఈరోజు దాని యొక్క ఫలితాలు అన్నీ కూడా అగ్రవర్ణాల ఉన్నతికి ఒక అమృతంలాగా ఉపయోగపడుచున్నావి అని అన్నారు. తెలంగాణ సాధన కోసం అమరులైనటువంటి అనేక ఉద్యమాలు చేసినటువంటి బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలందరికీ ఎలాంటి అవకాశాలు లేకుండా ఇవాళ ఒక విషసంస్కృతి తో పాటు ఎలాంటి ప్రభుత్వ ఫలాలు అందించకుండా దూరానికి నెట్టి వేయబడుతున్న సందర్భంగా బీసీ ఎస్సీ ఎస్టీ సభ్యులందరూ మంగళవారం అమరవీరుల స్థూపాల ముందు అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించడానికి వెళ్లినప్పుడు రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగము వారు అన్ని పోలీస్ స్టేషన్లకు సమాచారం ఇవ్వడం వలన అన్యాయంగా అక్రమంగా మంగళవారం రోజున బీసీ ఎస్సీ ఎస్టీ జిల్లాల కార్యవర్గాలను తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నివాళులు అర్పించడానికి వచ్చినప్పుడు ఎక్కడికక్కడ నిర్బంధించి కనీసం శ్రద్ధాంజలి ఘటించ కుండా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో మధ్యాహ్నం నుండి సాయంత్రం 8 గంటల వరకు నిర్బంధించి కూడా ఒక ఉక్కు పాదంగా బీసీ ఎస్సీ ఎస్టీల పైన మోపుచున్నందుకు బహుజనులందరూ కూడా నిరసన తెలుపుతూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం బి సి, ఎస్ సి, ఎస్ టి ల ఉన్నత కొరకు పాటుపడుతుందని ఇప్పటివరకు అనుకున్నాము. . 92 శాతం ఉన్నటువంటి బహుజనులకు రాజ్యాంగబద్ధంగా అందవలసినటువంటి పదవులు అన్నీ కూడా అందాలనే ఉద్దేశంతోటి ఈ నిరసన కార్యక్రమాలు చేయడం జరుగుతుంది. కాబట్టి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఇప్పటికైనా ఈ బహుజనులకు న్యాయబద్ధంగా రావలసినటువంటి సంక్షేమ ఫలాలు అన్నీ కూడా అదే విధంగా విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో వారికి సముచితమైనటువంటి స్థానాన్ని కల్పించాలని ఒక పత్రికా ప్రకటనలో వరంగల్ ఉమ్మడి జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ కన్వీనర్ డాక్టర్ చందా మల్లయ్య పత్రికా ముఖంగా వారి ప్రసంగంలో ఆవేదనను వెలిబుచ్చారు.

## లారీని ఢీ కొట్టిన కారు లారీ డ్రైవర్ నిరక్ష్యానికి సాఫ్ట్ వేర్ ఉద్యోగి బలి

ఐనవోలు,ప్రభాతవార్త

లారీని కారు ఢీ కొట్టిన ఘటనలో లారీ డ్రైవర్ నిరక్ష్యానికి ఎంతో భ విష్యత్తు ఉన్న ఒ సాఫ్ట్‌వేర్ ఉద్యో గిని మృత్యువు కబళించింది.ఐనవోలు ఎస్సై పస్తం శ్రీనివాస్ తెలిపిన వివరాలు ప్రకారం పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం గోదా వరిఖని గ్రామానికి చెందిన చింత కింది శివ సాయి(29) అనే వ్యక్తి ఖమ్మంలో సాఫ్ట్ వేర్ ఉద్యోగిగా జీవనం సాగిస్తున్నాడు.బుధవారం తెల్లవారుజామున తన సొంత కారులో ఖమ్మం నుండి వరంగల్ కు బయలుదేరాడు.ఈ క్రమంలో ఖ మ్మం నుండి వరంగల్ వైపు సి మెంట్ బస్తాలతో వెళ్తున్న లారీ ఐనవోలు మండలం పంతిని గ్రామం హెచ్‌పీ పెట్రోల్ పంపు వద్దకు చేరు కోగానే ఎటువంటి ఇండికేషన్ ఇవ్వ కుండా లారీ డ్రైవర్ సడన్‌గా రోడ్డు పై లారీని నిలిపాడుమృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మే రకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.కాగా శివ సాయికి వివాహం కాలేదు.అడికి ఇద్దరు అక్కలు ఉన్నారు

# జిల్లాలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఆరా

## పథకాల అమలు తీరు పరిశీలనకు వచ్చికేంద్ర మంత్రిత్వ శాఖ,ఐ అండ్ బి, జాయింట్ సెక్రటరీ ప్రీథుల్ కుమార్.





**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త** ,కేంద్ర మంత్రిత్వ శాఖ,ఐ అండ్ బి, జాయింట్ సెక్రటరీ ప్రీథుల్ కుమార్ ములుగు జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మర్యాదపూర్వకంగా పూల మొక్కను అందించి కేంద్ర మంత్రిత్వ శాఖ,ఐ అండ్ బి, జాయింట్ సెక్రటరీ ప్రీథుల్ కుమార్ కి సాదర స్వాగతం పలికారు.అనంతరం కలెక్టర్ తన ఛాంబర్ లో జాయింట్ సెక్రటరీ తో కలసి జిల్లా అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర సంక్షేమ పథకాలు ప్రధానమంత్రి కృషి సించాయి యోజన (పీ.ఎం.కే.ఎస్.వై.),జల్ జీవన్ మిషన్ (జే.జే.ఎం.) స్కీమ్ గ్రౌండ్ ఇన్స్పెక్షన్ లో భాగంగా జాయింట్ సెక్రటరీ రెండు రోజుల పర్యటనకు ములుగు జిల్లాకి వచ్చారని తెలిపారు.జిల్లాలో నీటిపారుదల పాలెం వాగు ప్రాజెక్ట్,ఆర్ డబ్ల్యూ ఎస్ విభాగం జిల్లా ఐఈసి కన్సల్టెంట్ ఐ హెచ్ హెచ్ ఎల్ లు, కమ్యూనిటీ మరుగుదొడ్లు, విభజన షెడ్లు, స్వచ్ భారత్ పథకం,ఆయిల్ పామ్, మిరప ప్రాసెసింగ్ యూనిట్లు,జిల్లాలో అమలు అవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి కలెక్టర్ జాయింట్ సెక్రటరీకి సమగ్రంగా వివరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు,ఆర్ డబ్లు ఎస్ ఎస్ ఈ మల్లేశం,వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, ఉద్యానవ శాఖ అధికారి సంజీవ రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పంచాయతీరాజ్ మినిస్టర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా శ్రీనివాస్

*ములుగు, జూన్ 4, ప్రభాతవార్త :*



తెలంగాణ పంచాయితి రాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయూస్ అసోసియేషన్ ములుగు యూనిట్ యొక్క సర్వ సభ్య సమావేశం సంక్షేమ భవనం, ములుగు నందు యస్. వినీత్ కుమార్, జనరల్ సెక్రెటరీ, ములుగు యూనిట్ అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఇట్టి సమావేశమునకు సంపత్ రావు , అదనపు కలెక్టర్( స్థానిక సంస్థలు) ముఖ్య కార్య నిర్వహణ అధికారి, జి. ప్ర. ప. ములుగు ముఖ్య అతిదిగా హాజరైనారు. ఇట్టి సమావేశములో పంచాయితి రాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయూస్, ములుగు యొక్క వివిద ఉద్యోగుల సమస్యలపై చర్చ , తీసుకోవలసిన చర్యలపై చర్చించడం జరిగినది. ఇటీవలి కాలములో బదిలీల వలన జిల్లా సంఘములో వివిద హోదాలలో ఏర్పడిన ఖాళీలను ఈ క్రింద తెలిపిన ఉద్యోగులను ఎకగ్రీవముగా ఎన్నుకోవడం ద్వారా నూతన సంఘ బాద్యులుగా ఎన్నుకోవడం జరిగినది. బర్మావత్ శ్రీను,పర్యవేక్షకులు ని జిల్లా అధ్యక్షులు సతీష్, సీనియర్ అసిస్టెంట్, ని అసోసియేట్ ప్రెసిడెంట్ టి. నరేష్, జూనియర్ అసిస్టెంట్ ని జాయింట్ సెక్రెటరీ సంతోష్ , సీనియర్ అసిస్టెంట్ ని స్టేట్ కౌన్సిలర్ ఇందిరా ప్రియ దర్శిని , జూనియర్ అసిస్టెంట్ ని ఆర్గానైసింగ్ సెక్రెటరీ శ్రీదర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ని ఈ. సి. మెంబర్ యస్, పద్మ , పర్యవేక్షకులు ని ఆర్గానైసింగ్ సెక్రెటరీ గా ఎన్నుకోవడం జరిగినది. ఈ సందర్భం గా శ్రీ సంపత్ రావు , అదనపు కలెక్టర్( స్థానిక సంస్థలు) ముఖ్య కార్య నిర్వహణ అధికారి, జి. ప్ర. ప. ములుగు మాట్లాడుతూ ఉద్యోగులు అందరూ సమన్వయం తో పనిచేసి జిల్లాలో పంచయత్ రాజ్ శాఖని ముందు వరసలో ఉంచాలని, ఉద్యోగులని ఉద్దేశించి ప్రసంగించినారు, అదే విదముగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు ప్రతి పంచాయత్ రాజ్ ఉద్యోగికి ఒక ఛాలెంజ్ గా తీసుకొని అందరూ సమన్వయంతో పనిచేసి ఎన్నికలు విజయవంతముగా పూర్తి చేయాలని సూచించినారు. మరియు ఉద్యోగులకి ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా సంఘం ద్వారా తెలియపరిస్తే వాటిని తక్షణమే పరిష్కరిస్తానని తెలిపినారు. నూతనమూగ ఎన్నిక అయిన శ్రీ బర్మావత్ శ్రీను, పర్యవేక్షకులు మాట్లాడుతూ ఉద్యోగులు అందరూ ఏకగ్రీవముగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఉద్యోగులకి ఎదురయ్యే సమస్యలని అధికారుల దృష్టికి తీసుకుపోయి పరిష్కారమయ్యేలా కృషి చేస్తానని, సంఘ నియమాలకి కట్టుబడి పనిచేస్తానని తెలియజేసినారు . ఇట్టి సర్వ సభ్య సమావేశమునకు ములుగు జిల్లా పరిదిలోని పది మండలాల పంచాయత్ రాజ్ ఉద్యోగులు హాజరైనారు.

# ఎంజీఎం లో వృద్ధులకు ప్రత్యేక వార్డు ఏర్పాటు చేయండి

## వరంగల్ కలెక్టర్ కి విజ్ఞప్తి చేసిన సీనియర్ సిటిజన్స్

**జూన్ 4, ప్రభాతవార్త, వరంగల్ కలెక్టరేట్ :** బుధవారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, చైర్మన్ మహాత్మా గాంధీ స్మారక వైద్యశాల వరంగల్ గారిని తమ కార్యాలయంలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హనుమకొండ ప్రతినిధులు కలుసుకొని మహాత్మా గాంధీ స్మారక వైద్యశాల వరంగల్ లో వృద్ధులకు ప్రత్యేక వార్డు ఏర్పాటు చేయాలని వినతి పత్రం సమర్పించడం జరిగినది. 2007 తల్లిదండ్రులు వృద్ధుల పోషణ సంరక్షణ చట్టం మరియు 2011 నియమాలను అనుసరించి ప్రాణాంతక వ్యాధులు, దీర్ఘకాలిక వ్యాధులకు ఒకే చోట వైద్య సదుపాయాలు అందజేయుటకు చట్టం పొందుపరచబడి ఉన్నది. ఈ క్రమంలో చట్టాన్ని అమలు చేయడంలో ప్రభుత్వం చొరవ తీసుకొని మహాత్మా గాంధీ వైద్యశాలలో 20 పడకలతో ప్రత్యేక వార్డును వృద్ధులకు ఏర్పాటు చేయుటకు ఆదేశాలు జారీ చేసి ఉన్నది, కనుక గౌరవ జిల్లా కలెక్టర్ గారు ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి ప్రత్యేక వార్డు ఏర్పాటు చేసి వయోవృద్ధులకు వైద్యం అందించుటకుగాను తమ వినతిపత్రంలో కోరారు. గతంలో అవుట్ పేషంట్ల కొరకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయుట వలన వయో వృద్ధులకు త్వరితగతిన వైద్య సేవలు సమర్థ వంతంగా అందుచున్నవని వినతిపత్రములో తెలియజేశారు. ఈ కార్య క్రమంలో వయోవృద్ధుల సంక్షేమ సంస్థ కార్యదర్శి తేరాల యుగేందర్, మార్క రవీందర్ గౌడ్, గంగారపు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతితో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

## డిప్యూటీ తాహాశిల్దార్ మహేందర్.



**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం) ప్రభాతవార్త,** భూ భారతితోనే భూ సమస్యల పరిష్కారమవుతాయని వెంకటాపురం మండలం డిప్యూటీ తాహాశిల్దార్ మహేందర్ పేర్కొన్నారు.బుధవారం వెంకటాపురం మండలం, బర్లగూడెం గ్రామంలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు.ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించి ప్రజల భూములకు సంబంధించిన సమస్యల దరఖాస్తులను ఆయన స్వయంగా స్వీకరించారు.వీటిని క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి తదుపరి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసు కుంటామన్నారు. అనంతరం ఆయన భూభారతి చట్టం పై అవగాహన సదస్సు నిర్వహించారు.భూ భారతిచట్టం రెవిన్యూ అవగాహన సదస్సులో డిప్యూటీ తాహాశిల్దార్ మహేందర్ , రెవిన్యూ ఇన్స్పెక్టర్ విష్ణువర్ధన్, గ్రామపంచాయతీ కార్యదర్శి మోనిక, రెవెన్యూ జూనియర్, రికార్డు అసిస్టెంట్,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ములుగు వార్త

# గోవదను నిషేదించాలి

## బిజెపి మండల పార్టీ అధ్యక్షులు వినుకొల్లు చక్రవర్తి



**ప్రభాతవార్త ఏటూరు నాగారం. :** గోవధను నిషేధించాలని ,గోవుల మాంసాన్ని విక్రయించే వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు వినుకొల్లు చక్రవర్తి అన్నారు.వచ్చే బక్రీద్ పండుగకు గోవుల మరియు ఒంటెల మాంసాన్ని విక్రయించరాదని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. హిందువులు గోవులను దేవతలుగా పూజిస్తే వాటిని వధించి హిందూ ధర్మానికి భంగం కలిగించే విధంగా చేయడం మంచిది కాదన్నారు. కొంతమంది వ్యాపారులు ఆవులను ఒంటెల మాంసాన్ని విక్రయించడం జరుగుతుందని వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరామన్నారు. గ్రామాల్లో ఎక్కడ కూడా గోవద జరిగితే బిజెపి నాయకులకు సమాచారం ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కర్నే సంపత్ ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యం మండల బీజేవైఎం అధ్యక్షులు వెయ్యల రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# విద్యారంగాన్ని విస్మరించడంలో బిఆర్ఎస్ ,కాంగ్రెస్ లకు తేడా లేదు

## ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు వుట్కూరి ప్రణీత్ గౌడ్



**ప్రభాత వార్త ఎల్కతుర్తి** మండల కేంద్రంలో... ఎస్ఎఫ్ జిల్లా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఊట్కూరి ప్రణీత్ గౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు వారు మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా మండల కేంద్రంలోని ఎం ఈ ఓ ఆఫీసులో పర్యవేక్షణలో భాగంగా వివిధ పాఠశాలలను తనిఖీ చేసి ఆయా పరిస్థితులను తెలుసుకున్నట్లు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వుట్కూరి ప్రణీత్ గౌడ్ అన్నారు ఈసందర్భంగామాట్లాడుతూ...జూన్ 12న ఈ విద్యా సంవత్సరం ప్రారంభోత్సవం సందర్భంగా వసతులను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు...రానున్నది వర్షాకాలమని జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో కొన్ని బిల్డింగ్స్ శిధిలావస్థలో ఉన్నాయని అట్లాంటి పాఠశాలల బిల్డింగ్లను గుర్తించి డిస్మెంటల్ చేసి నూతన భవనాల నిర్మించాలని. అదేవిధంగా తరగతులకు అనుగుణంగా టీచర్స్ ను నియమించాలని, పాఠశాలలో పరిశుభ్రత కోసం స్కావెంజర్స్ లను నియమించాలని... కొన్ని పాఠశాలలకు ప్రహరి గోడలు, కిటికీలకు జాలీలు, కరెంటు సదుపాయం, లేదా వాటర్ సదుపాయం, వాష్రూమ్స్ సదుపాయం లేని పాఠశాలలు కూడా జిల్లా కేంద్రంలో ఉన్నాయని తక్షణ వాటిపై సమీక్ష సమావేశం నిర్వహించి విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే సమస్యలు పరిష్కరించాలని పెండింగ్లో ఉన్న రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్టం చేయాలని లేకుంటే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాల నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కొండ చరణ్ పెండాల అరుణ్ చిర్ర సాయి పెండాల రామ్ చరణ్..

# ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో అవకతవకలు

గ్రామపంచాయతీ ఎదుట మహిళలు దర్నా,,
పంచాయతీ కార్యదర్శికి సమస్యలతో కూడిన వినతి పత్రం,
ఎంపిడి ఒకు పిర్యాదుచేసిన నార్లాపురం గ్రామస్తులు,
కలకలంరేపిన ఇందిరమ్మ ఇండ్ల పంపిణి.
డబ్బులకు అమ్ముడు పోయిన నాయకులు,



**తాడ్వాయి ప్రభాతవార్త (జూన్ 04)** ఇందిరమ్మ ఇండ్లపంపిణి చిలిపి చిలిపి గాలివాన వలెమారింది.ములుగుజిల్లాలోని తాడ్వాయి మండలం నార్లాపురంలో ఇండ్లురాని పేదలు రోడ్డెక్కారు. బుదవారం గ్రామపంచాయతీ వద్దకు గ్రామంలోని మహిళలు చేరుకున్నారు. జి పి కార్యాలయం ఎదుట నిరసనకు దిగారు. ఇండ్లురాని లబ్దిదారులు ఆందోళన చేశారు. గ్రామ పంచాయతీ ఎదుట దర్నాను నిర్వహించారు. ఇండిరమ్మ ఇండ్లపంపిణిలో బారీగా అవక తవకలు చేశారని, ఆరోపించారు ఇష్టం ఉన్నవాల్లకె ఇఅడ్లు, కేటాయించారని, ఉన్నవాళ్లకే ఇండ్లు ఇచ్చారని, డబ్బులు ఇచ్చిన వాల్లకె జాబితాలో పేరు రాశారని ద్వజమెత్తారు అదికారులు ఏవిషయమైంది తెలిపేదాక ఇక్కడినుంచి కదలనమని పట్టుపట్టారు. పంచాయతీ కార్యదర్సి ఎంతచెప్పినా మహిళలు, యువకులు వినిపించుకోలేదు మండలానికి వెల్లమని చెప్పడంతో నార్లాపురంలో దర్నామానుకుని మండలానికి వెల్లి అదికారులను కలిసిమాబాధను, తెలుపుతామని అన్నారు మహిళలు దర్నాతో నార్లాపురంలో కలకలం రేపింది. ఈసమస్య ఇంతటితో పోకుండా



జిల్లాకేంద్రానికి పాకింది. పంచాయతీకకర్యదర్సికి మహిళలు ఇండ్లపంపిణి చేసిన నాయకులపై జరిగిన అవకతవకలపై కలెక్టర్ దృష్టికీ తీసుకెల్లమని వినతిపత్రం సమర్పించారు. ..ఎంపిడి ఓకునార్లాపురం గ్రామస్తుల వినతిపత్రం!!!!!!!!!!తాడ్వాయి ఎంపిడి ఓ వసూనవానికి నార్లాపురం యువకులు వినతిపత్రం సమర్పించారు. మండలంలోని నార్లాపురంలో ఇందిరమ్మ ఇండ్లపంపిని గ్రామంనుంచి మండలకేంద్రానికి సమస్యచేరింది ఎంపిడి ఓ మసునావాని మాట్లాడుతు సమస్యను అడిగితెల్సుకున్నారు. యువకులు వినతిపత్రం సమర్పించిన దానిలో ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు ఇవ్వలేదని ఆరోపించారు ఇండ్లపంపిని కాంగ్రేసునాయకులు ఇష్టారాజ్యంగక చేశారని ఆరోపించారు. తగినవిదంగా న్యాయం చేయాలని కోరారు,తప్పకుండా సమస్యను పరిస్కరిస్తామని ఎంపిడి ఓ నార్లాపురం గ్రామస్తులకు తెలిపారు.ఇండ్లసమస్య చీలికి చిలికి గాలివానతో ఆగకుండా తుఫాన్ గా మారె అవకాశాలు ఉన్నాయి. ..అధికారులు స్పందిస్తెనె సద్దుమణిగింది!!!!!!!!!!!!!మండలంలోని నార్లాపురం లో కలకలం రేపిన ఇందిరమ్మ ఇండ్లసమస్య అధికారులు స్పందిస్తేనె సద్దుమనిగే అవకాశాలు ఉన్నాయని పలువురు అంటున్నారు. అదికారులు చోక్యంచేసుకుని ఇండ్లరాని వాళ్లకు న్యాయం జరిగేవిదంగా అధికారులు పరిస్కరిస్తె తప్పసద్దుమనిగే విదంగా లేనట్లుంది.ఈ సమస్య ఇంతటితో పోకుండా ఎక్కడివరకు దారితీస్తుందో అని నార్లాపురంలోనె కాకుండా మండల వ్యాప్తంగా చర్చించుకుంటున్నారు.

# రైతాంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలి

ఈ నెల 12 న తెలంగాణ రైతు సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి..

రైతు రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వెంకట్ రెడ్డి



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** రైతాంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి అన్నారు. బుధవారం రైతు సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం తీగల ఆగి రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వెంకటరెడ్డి హాజరై మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ సమస్యలను పూర్తిగా విస్మరించాయని అన్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదని, ఎరువులు పురుగుమందుల ధరలు పెరిగాయని,ప్రకృతి వైపరీత్యాలతో ఈ సంవత్సరం రైతులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. లక్నవరం చెరువుకు గోదావరి నది జలాలు అందించాలని, లక్నవరం కాలువల లైనింగులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. సాగులో ఉన్న రైతులందరికీ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా ప్రతి రైతుకు అందించాలని, రుణమాఫీ సక్రమంగా అమలు చేయాలని కోరారు. ఈనెల 12న గోవిందరావుపేటలో తెలంగాణ రైతు సంఘం ములుగు జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ మహాసభకు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పోతినేని సుదర్శన్ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. రైతులందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు ఈ సమావేశంలో రైతు నాయకులు గుండు రామస్వామి, కాప కోటేశ్వరరావు, నాగరాజు, ఆది రెడ్డి, సదానందం, సూర్యనారాయణ, గొర్ల శ్రీను, సాంబయ్య,నాగేష్, కృష్ణారావు, ఐలయ్య, పురుషోత్తం రెడ్డి, నిమ్మల బిక్షం ,తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్లకోసం ఇంకెన్నల్లో..?

ప్రభుత్వ భూమిలో పెదలు గుడిసెలు,
109 మంది లబ్దిదారులు గుడిసెల కోసం గుంజలు పాతె,
ఈ విషయం తెల్సి డి టి వచ్చెఆగమని సముదాయించె,
,3 ఏండ్లు ఆగాం,, ఇక మావల్లకాదు గుడిసెలెస్సుడే,,

*తాడ్వాయి ప్రభాతవార్త (జూన్ 04)*

ఇండ్లకోసం,,ఇంకెన్నాలో. ఆగేది, అని ఇండ్లస్థలాల పట్టాలు వచ్చిన పేదలంతా అగ్రహం తొ ఊరిలో నుంచి ఇంటికొకరు వంతున మహిళలు మగవారు కదిలారు. మండలంలోని కకటాపురం క్రాస్ రోడ్డు వెనుకబాగంలో ప్రభుత్వ భూమి ఉంది, కాటాపురంలోని అన్నివర్గాలప్రజలు 109 మంది లబ్దిదారులు అక్కడికి చేరుకుని ఇండ్లకోసం బడితెలను పాతారు. గుంపులు, గుంపులు గుంపులుగా ఉండట్తొ ఇక్కడ ఎదోజరుగుతుందని గ్రహించిన కొందరు ఇంఆర్జి తహశీల్దార్ కి సమాచారం ఇచ్చారు. కలెక్టర్ దృష్టికి ఈవిషయం తెలిస్తె ఇబ్బంది అవుతుందని ముందస్తుగా తహశీల్దార్ సంఘటన స్థలానికీ చేరుకున్నారు. ఇండ్లపట్టాలను 3 ఏండ్లకిందట అప్పటి తహశీల్దార్ ముల్కనూరి శ్రినివాస్ కలెక్టర్ తొ చెప్పి ఆయన ఆదేశం మేరకు ఇండ్లపట్టాలను 109 మందికి పంపిణిచేశారు, ఇదిగో, అదిగొ అని ఇటు తహశీల్దార్ ,అటు నాయకులు కాలయాపన చేశారని లబ్దిదారులు ఆరోపించారు. సంయమనం పాటించమని ఇంచార్జీతహశీల్దార్ లబ్దిదారులను సముదాయించారు, ఇంకెన్నిరోజులు ఆగాలని, ఇక ఆగేదిలేదని పట్టుపట్టారు. నేను ఉన్నాను కొద్దిరోజులు ఆగమని, మీకిచ్చిన పట్టాలు కూడ కలెక్టర్ ఇచ్చినవి కాదన్నారు, ఈక్రమంలో లబ్దిదారులు ఇంఆర్జి తహశీల్దార్ తొ వాగ్వివాదానికి దిగకరు, షముదాయించి వెల్లిపోయారు, ..ఆగలేం,,,గుడిసెలు వేసుడే!!!!!!!!!!ఆగలేమని గుడీసెలు వేసుడే అని లబ్దిదారులు అన్నారు. ఎవరువచ్చినా ఈవిదంగా అని కాలయాపన చేస్తున్నారు. వర్షానికి తడుస్తూ, ఎండకు ఎండుతూ కూలిపోయె విదంగా ఉన్నటు వంటి గుడెసెల్లో ఎంతకాలం ఉండాలని మండిపడ్డారు, ఏనాయకుడు ఇవ్వరు, ఏ అదికారులు రారని తేలిపోయిందని రెండురోజుల్లో స్థలం ఆపుకుని కుంజలు పాతిన భూమిలో గుడిసెలను వేషుకుని ఉంటామని ఖరాఖండిగా అన్నారు ఏమిజరుగు తుందో చూడవలసిందే అని పలుగ్రామాల ప్రజులు అంటున్నారు.



## ఏటూరునాగారం వార్త

# శ్రీ ధర్మశాస్త్రఆలయంలో వైభవంగా ఉత్తరా నక్షత్ర పూజ

*ప్రభాతవార్త ఏటూరు నాగారం :*



శ్రీ ధర్మశాస్త అయ్యప్ప దేవాలయం ఏటూర్ నాగారం నందు స్వామి వారి జన్మ నక్షత్రం ఉత్తరా నక్షత్రము సందర్భంగా బుధవారం ఉదయం భక్త జన సమూహం నడుమ స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు మరియు పడిపూజ కార్యక్రమం అర్చకులు సతీష్ శర్మ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బోలుసాని గౌరీ శంకర్, ఉపాధ్యక్షులు అల్లి శ్రీనివాస్, పాలకుర్తి పాపన్న గురుస్వామి, కూచన నరసింహారావు ,అటి క కృష్ణ ,గణేష్, శివకుమార్, గంజి రమేష్, ప్రసాద్ ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# మేడారం అడవుల్లో కొనసాగుతున్న ప్లాస్టిక్ నిర్మూలన.

ఏటూరునాగారం అభయారణ్యంలో గత రెండు రోజులుగా ప్లాస్టిక్ సేకరణ.

ఫారెస్ట్ రేంజ్ అధికారి అబ్దుల్ రెహమాన్.



**ఏటూరునాగారం రూరల్జూన్ 04,ప్రభాతవార్త :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం జూన్ 05 సందర్భంగా, ఏటూరునాగారం రేంజ్ అధికారి అబ్దుల్ రెహమాన్ మేడారం అడవుల్లో ప్లాస్టిక్ నివారణ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా రేంజ్ అధికారి మాట్లాడుతూ, అడవుల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను విసిరి వేయవద్దని సూచించారు. బుధవారం టన్నుల కొద్ది ప్లాస్టిక్ చెత్త నివారణ చర్యలను కొనసాగిస్తూ ఆటవీ శాఖ 80 మంది సిబ్బంది గురువారం జరగబోయే ప్రపంచ పర్యావరణ దినోత్సవానికి, "స్వచ్ఛదనం ఆటవీ పచ్చదనం" అనేలా చర్యలు తీసుకుంటామని, ప్లాస్టిక్ నిషేధించెందుకు కఠిన నిబంధనలు అమలు చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్లు, బీట్ ఆఫీసర్లు, బెస్ క్యాంప్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పిఎం అప్రెంటిస్ మేళాను సద్వినియోగం చేసుకోగలరు

ఆర్ ఐ టి ఐ ప్రిన్సిపాల్ జగన్మోహన్ రెడ్డి

**ప్రభాతవార్త ఏటూరు నాగారం :** ప్రభుత్వ ఆర్ఐటిఐ ఏటూరు నాగారం లో ఈనెల 9వ తేదీ నందు జరిగే పీఎం అప్రెంటిస్ మేలాను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్ ఐటిఐ ప్రిన్సిపాల్ జగన్మోహన్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ పిఎం నామ్ కు హైదరాబాద్ నుండి వివిధ కంపెనీల ప్రతినిధులు విచ్చేయుచున్న సందర్భంగా ఐటిఐ పూర్తి చేసిన విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో పాటు రెండు జిరాక్స్ కాపీలను తీసుకొని ఈనెల9వ తారీకు సోమవారం ఉదయం 11 గంటలకు ఐటిఐ కళాశాల నందు హాజరు కాగలరని ప్రకటనలో తెలిపారు

# పర్యావరణాన్ని పరిరక్షిద్దాం- భూమిని బతికిద్దాం

**-ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టినప్పడే మానవాళికి మనుగడ**

**-సైన్స్ ఉపాధ్యాయుడు ఓదెల చంద్రమౌళి**

**-నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం**

*నల్లబెల్లి, జూన్ 4. ప్రభాతవార్త*

కోట్ల సంవత్సరాల క్రిందట ఏర్పడిన భూగ్రహణంపై అనేక రకాలైన జీవకోటి మనుగడ కొనసాగుతుందని అలాంటి మన అందరి తల్లితో పాటు మనం జీవించడానికి ఆధారమైన భూదేవిపై ప్లాస్టిక్ మహమ్మారి యుద్ధ ప్రకటించి మానవాళి మనుగడకు జీవకోటికి ముప్పు వాటిల్లే విధంగా ముందుకు సాగుతుందని ఇలాంటి విపత్కర సమయంలో మన భూతల్లిని మనం కాపాడుకోవాలని ప్రతి మానవుడు నడుం బిగించి ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టినప్పుడే మానవాళి మనుగడ కొనసగుతుందని తెలియచెప్పేందుకే నేటి పర్యావరణ దినోత్సవం సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయుడు చంద్రమౌళి మాటల్లోనే విందాం... భూమి మన తల్లి దానిని రక్షించాలి, పక్షులు, జంతువులు, చెట్లు కూడా మన కుటుంబం కాలుష్యాన్ని నిరారించి పర్యావరణాన్ని కాపాడుదాం, భవిష్యత్తు తరాల కోసం సుందరమైన లోకాన్ని తయారు చేద్దాం. పర్యావరణ పరిరక్షణ భారతీయ సంస్కృతి ద్యేయం. భూమి చుట్టూ వాతావరణ కాలుష్యం వల్ల ఎన్నో అరుదైన జీవజాతులు అంతరించిపోతూనే ఉన్నాయి. ఇది ఇలానే కొనసాగితే చివరికి మనషి కూడా అందరించిపోయే ప్రమాదం ఉంది. ఈ సందర్భంగా ప్రభాతవార్తతో ప్రముఖ సైన్స్ ఉపాధ్యాయుడు ఓదెల చంద్రమౌళి మాట్లాడుతూ....

**-ప్రపంచ పర్యావరణ దినోత్సవ చరిత్ర....:** 1972లో స్టాక్ హోమ్‌లో జరిగిన ఐక్యరాజ్యసమితి సవేశంలో పర్యావరణ పరిరక్షణపై చర్చించగా, 1973 జూన్ 5న మొదటి ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహించబడింది. ప్రతి సంవత్సరం దీనికి ఒక ప్రత్యేక థీమ్ ఉంటుంది. 2024లో సౌదీ అరేబియా ఈ దినోత్సవాన్ని ల్యాండ్ రిస్టోరేషన్ డిసర్టిఫికేషన్ అండ్ డౌట్ రిసైలెన్స్ అనే థీమ్‌తో నిర్వహించింది.



**-సమస్త జీవులకు ఆదారంగా నిలిచిన భూమి....:** భూమి ఒకటి మాత్రమే. ఇది అన్ని జీవులకు ఒకే ఒక్క నివాస స్థలం. మన ప్రాచీన గ్రంథాలు, పూర్వికుల జీవన విధానం పర్యావరణం పట్ల ఆపారమైన గౌరవాన్ని ప్రదర్శిస్తాయి. అయితే నేటి సమాజంలో అభివృద్ధి పేరుతో మనం భూమిని దారుణంగా నాశనం చేస్తున్నాం.

**-అభివృద్ధి పేరిట పర్యావరణానికి ముప్పు....:** పారిశ్రామిక విప్లవం తరువాత మానవుని తలంపు ఎలా ఎక్కువగా తక్కువ సమయంలో ఉత్పత్తి చేయాలి. అనే దానిపైనే కేంద్రీకృతమైంది. కానీ ఇది వాతావరణ సమతుల్యతను పూర్తిగా దెబ్బతీసింది. మొక్కలు నరికివేయడం, అడవులు తగ్గిపోవడం వల్ల కార్బన్‌డయాక్సైడ్ స్థాయి పెరిగింది. ఇది గ్రీన్ హౌస్ ఎఫెక్ట్‌ను పెంచి భూమి ఉష్ణోగ్రతలను పెంచుతుంది. భూమి ఉష్ణోగ్రత పడడం వల్ల మంచు ఖండాలు కరిగి సముద్రం మొత్తం రోజు రోజు పెరుగుతూనే ఉంది. ఇది ఇలానే కొనసాగితే భూమి అందులో మునిగిపోక తప్పదు.

**-ప్లాస్టిక్ మహాభూతం....:** ప్లాస్టిక్ ఒక విధంగా మానవ సౌలభ్యానికి మారుపేరుగా మారినప్పటికీ ఇది పర్యావరణానికి పెనుభూతంగా మారింది. చివరకు ఈ ప్లాస్టిక్ భూతం భూమిని మింగేసే అంతగా తయారైంది. ప్రపంచంలో ప్రతి నిమిషం ఒక మిలియన్ ప్లాస్టిక్ బాటిళ్లు కొనబడుతున్నాయి. వాటిలో 90 శాతంకి పైగా రిసైకిల్ చేయబడటం లేదు. ఇది భూభాగాన్ని, జల వనరులను, సముద్రాలను కలుషితం చేస్తోంది. పలు జీవులు ప్లాస్టిక్ తిన్న ఫలితంగా మృత్యువాత పడుతున్నాయి.




**-వాతావరణ మార్పులు-భయంకర సంకేతాలు....:** ఇలా వాతావరణంలో అనుకొని మార్పులు సంబంధించడం వల్ల నేడు ఎన్నో



రకాలైనటువంటి విపత్తులు సంభవిస్తున్నాయి. అనియంత్రిత వర్షాలు, తీవ్రమైన ఎండలు, ఆకాలంలో కరువులు, సముద్ర మట్టం పెరగడం, హిమనదులు కరుగుతుండటం ఇవి అన్నీ మానవ చర్యల వల్లే జరిగే మార్పులు ఈ మార్పులు సృష్టిలో ఉన్న సమతుల్యతను చెదిపేస్తున్నాయి.

**-భారతీయ సంస్కృతిలో పర్యావరణ పరిరక్షణ...:** మన సంస్కకృతిలో వృక్షాలను, జలాన్ని, గాలిని దేవత్వంతో చూడడం మనకు సహజం, తులసి మొక్కను దేవతగా పూజించడం, నదులను పవిత్రంగా భావించడం, వృక్షార్చన చేయడం వంటి ఆచారాలు ఇవన్నీ కూడా పర్యావరణాన్ని పరిరక్షించడానికి మన పూర్వికులు చేసినటువంటి ఒక గొప్ప ప్రయత్నం దాన్ని ఆచారంగా పాటించడం అనేది మన యొక్క కర్తవ్యం. ఉదాహరణకు పండుగల సమయంలో వృక్షాలను నాటడం వనమహోత్సవం, పశుపక్ష్యాదులను గౌరవించడం, పూజించడం, ప్రకృతిని భాగంగానే చేసుకునే సంస్కృతి కార్యక్రమాలు.

**-పరిష్కార మార్గాలు....:** రిడ్యూస్, రియూస్, రిసైకిల్ ప్రతి ఒక్కరి నిత్యజీవితంలో భాగంగా ఉండాలి. ఆర్గానిక్ వ్యవసాయం మట్టికి జీవం తెస్తుంది. ప్లాస్లిక్ నిషేదం ఖచ్చితంగా పాటించాలి. అరవుబీడులను అడవులను మారుస్తూ పునరావాస కార్యక్రమాటు చేపట్టాలి. పర్యావరణ శాస్త్రంపై అవగాహన, విద్యార్థులకు ప్రారంభ దశ నుంచే నేర్పించాలి. మన బాధ్యత- మన భూమి. భూమిని కాపాడుకుంటే ఒక్క ప్రభుత్వాలకే కాదు, ప్రతీ పౌరుడికి బాధ్యత ఉంది. ప్రతి ఒక్కరు ఓ మొక్క నాటి ప్లాస్టిక్ వినియోగం తగ్గించి, ప్రకృతిని గౌరవించడం ప్రారంభిస్తే సమిష్టిగా భూమిని రక్షించవచ్చు. మన భూమి రక్షితంగా ఉంటనే మన భవిష్యత్తు సురక్షితంగా ఉంటుంది.

**-ముగింపు....:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఒక జ్ఞాపిక మాత్రమే కాదు. మన సమాజానికి, భవిష్యత్ తరాలకి సంకేతం. పర్యావరణాన్ని పరిరక్షించు అన్న నినాదం ఒక బాధ్యతగా ఒక్క ప్రతిజ్ఞగా మార్చుకుందాం. ఈ భూమి మనకు ఇచ్చిన ఒకే ఒక్క వరం దాన్ని ప్రేమిద్దాం, కాపాడుకుందాం. మన భూమి- మన భవిష్యత్తు.

# నా ఎజెండా నియోజకవర్గ అభివృద్ధి మాత్రమే

**- పనిచేసే ప్రతీ ఒక్కరికి అవకాశాలు వస్తాయి**

**- పార్టీ బలోపేతంపైనే ప్రత్యేక దృష్టి**

**- ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

*రఘునాథపల్లి, జూన్ 4 ప్రభాతవార్త :*

కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజలపార్టీ అని, పార్టీ కోసం పని చేసే ప్రతీ ఒక్కరికి తప్పకుండా అవకాశాలు వస్తాయని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండల విస్తృతస్థాయి సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ సమర్థులను ఎంపికచేసి బలమైన నాయకత్వాన్ని తయారుచేయాలని, నాయకత్వ వరంగా పార్టీని బలోపేతం చేయడమే తనకు ముఖ్యంఅన్నారు. పదవులకు సీనియార్టితోపాటు సమర్థత కలిగిన అర్హులకు పదవులు అందచేయాలని, పనిచేసే వారికే అవకాశాలు వస్తాయని పైరవీలు ఉండవని స్పష్టంచేశారు. నా ఏజెండా నియోజకవర్గ అభివృద్ధి మాత్రమేనని, నియోజకవర్గంలో నీటి పారుదలతోపాటు విద్యా, వైద్యం ప్రజలకు అందుబాటులోకి తీసుకవస్తామన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలో ఆయకట్టు పెరిగి ధాన్యంత దిగుబడి “మరింత పెరుగుతుందని, ఘనపూర్ రిజర్వాయర్ నుండి నవాబుపేట ప్రధాన కాలువ సిసి లైనింగ్ ఏర్పాటుకు 148కోట్లు మంజూరు. అశ్వరావుపల్లి కుడికాలువ



ద్వారా రఘునాథపల్లి, లింగాలగణపురం మండలాలకు సాగునీరు అందించే ప్రయత్నం చేయడం జరుగుతుందన్నారు. చిల్పూర్, వేలేరు మండలలోని ఎగువ ప్రాంతాలకు మల్లన్న గండి ఎత్తిపోతలకు 1045 మంజూరు తెచ్చుకున్నామన్నారు. జూలైలోపు మల్లన్న గండి ఎత్తిపోతల పనులు పూర్తిచేసి ఎగువ ప్రాంతాలకు సాగునీరు అందింస్తామన్నారు. అదేవిధంగా ఘనపూర్ నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను తీసుకురావడం జరిగిందని, ఇంటిగ్రేటెడ్ రెవెన్యూ ఆఫీ సెస్ కాంప్లెక్స్‌ను నిర్మించుకో బోతున్నామన్నారు. నియోజకవర్గ ప్రజలకు 24గంటలు అందుబాటులో ఉంటానని, ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తనవద్దకు రావాలని కార్యకర్తలకు సూచించారు.

**పార్టీ బలోపేతానికి యువకులు,మహిళలు ముందుకు రావాలి..: జిల్లా పరిశీలకులు లింగం యాదవ్**

కార్యకర్తల సహకారం తోనే పదవులు అనుభవిస్తున్నామని, అందుకే పార్టీ మీ దగ్గరికి వస్తుందని, పార్టీ సంస్థాగత నిర్మాణం కోసం కార్యకర్తలను నాయకులుగా తయారు చేయడమే పార్టీ ఉద్దేశం మని జిల్లాపరిశీలకులు లింగం యాదవ్ అన్నారు. కడియం శ్రీహరి లాంటి వాల్లు కాంగ్రెస్ పార్టీ లోకి ఎందుకొచ్చారో కెసిఆర్ ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. నలబై రెండు శాతం సిఎం రేవంత్ రెడ్డి బిసిలకు ఇస్తున్నాడని, ఎస్సీ వర్గీకరణ చేసిన ఘనత రేవంత్ రెడ్డిదని తెలిపారు. ఆరు గ్యారెంటీలతో పాటు వైద్య,విద్య ఉచితంగా అందించే విధంగా సీఎం విశేషంగా కృషి చేస్తున్నారని అన్నారు. ఒక దళితున్ని ఉపముఖ్యమంత్రి ని చేసిన ఘనత కాంగ్రెస్ ది.. వచ్చే సంస్థాగత ఎన్నికలలో ఉమ్మడి వరంగల్ మొత్తం కాంగ్రెస్ జెండా ఎగరాలె అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్, మండలపార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి, పిఎస్ సిఎస్ చైర్మన్ అయిత జయరాములు, మాజీ ఎంపీపీ మేకల వరలక్ష్మీ, కావటీ భాస్కర్, వివిధ గ్రామాలపార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ సుందరీకరణ పనులు వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*జనగామ టౌన్, జూన్ 4 ప్రభాతవార్త :*

30లక్షలతో చేపట్టిన జనగామ పట్టణ సుందరీకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.బుధవారం అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి జనగామ పట్టణానికి సంబంధించి హనుమకొండకు వెళ్లే దారిలో సి.బి.ఎఫ్. నిధులు 30లక్షలతో నిర్మిస్తున్న ఆర్చి, విద్యుద్దీకరణ పనులను సంబంధిత మునిసిపల్ అధికారులతో కలెక్టర్ సందర్శించి పరిశీలించారు.జనగామ ముఖద్వారం ప్రయాణికులకు పట్టణ ప్రజలకు ఆకర్షణీయంగా కనిపించే విధంగా సుందరీకరణ పనులను చేపట్టాలని అన్నారు.విద్యుద్దీకరణతో హైవేపై వెళ్లేవారికి కూడా జనగామ ముఖద్వారం అందంగా కనిపించే విధంగా రూపొందించాలన్నారు.స్వాగతం తో పాటు ప్రభుత్వ చిహ్నాన్ని కూడా ఏర్పాటు చేయాలన్నారు.అంతేకాకుండా పరిసరాల్లోని చెత్తాచెదారాన్ని తొలగింపజేయాలని, అందమైన చెట్లను నాటింపచేయాలన్నారు.కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ మహిపాల్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ కలెక్టరేట్ జూన్ 4 ప్రభాతవార్త:** భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలనిజిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. బుధవారం వరంగల్ మండలం ఏనుమాముల ఖిలా వరంగల్ మండలం అల్లిపూర్ లో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసు కున్నారు. భూ భారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇప్పటికే వర్ధన్నపేట మండలంలో పైలెట్ ప్రాతిపదికన రెవెన్యూ సదస్సులు జరిపి, క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేశామని అన్నారు. ప్రస్తుతం జిల్లాలోని 12 మండలాలోని రెవెన్యూ గ్రామాలలో ఈ నెల 20వ తేదీ వరకు సదస్సులు నిర్వహించేలా ప్రణాళిక రూపొం దించామని తెలిపారు. తహసీల్దార్, నాయబ్ తహసీల్దార్ల నేతృత్వంలో రెండు బృందాలను నెలకొల్పి, ప్రతి రోజు ప్రతి మండలంలో రెండు గ్రామాలలో రెవెన్యూ సదస్సులు జరిపేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్స్ లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్ బిలో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సదస్సులలో స్వీకరించి భూభారతి కొత్త చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువు లోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. నిర్ణీత షెడ్యూల్ ను అనుసరిస్తూ ఆయా గ్రామాలలో అధికారులు ఉదయం నుండి సాయంత్రం వరకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వపరంగా నిర్ణీత ప్రొఫార్మాలో ప్రింట్ చేసిన దరఖాస్తులను అందజేయడం జరుగు తుందన్నారు. దరఖాస్తుల స్వీకరణ పూర్తయిన అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు సహకరించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును కలెక్టర్ పరిశీలన జరిపి, సమర్థ నిర్వహణకు అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడా లన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో సరైన విధంగా దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో తహశీల్దార్లు ఇక్బాల్, నాగేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# పి ఎం ఎస్ ఎస్ వై సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి బలోపేతానికి కృషి

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

శాశ్వత ప్రాతిపదికన మౌళిక సదుపాయాల కల్పనకు వెంటనే నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించిన కలెక్టర్



**వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త** రోగులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు పి ఎం ఎస్ ఎస్ వై సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో శాశ్వత ప్రాతిపదికన అవసరమగు మౌళిక సదుపాయాల కల్పనకు వెంటనే నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. బుధవారం వరంగల్ లోని కేఎంసీలోని పి ఎం ఎస్ ఎస్ వై సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా సందర్శించి హాజరు రిజిస్టర్ పరిశీలించి, ఆలస్యంగా విధులకు విధులకు హాజరైె ఇద్దరు డాక్టర్లు, హెడ్ నర్స్ నుండి సంజాయిషీ కోరాలని పర్యవేక్షకులను ఆదేశించారు. ఆసుపత్రి మొత్తం డాక్టర్లు, అధికారులతో కలియతిరిగి ఆసుపత్రికి కావలసిన అవసరాల గురించి ఆరా తీశారు. అందుతున్న వైద్య సేవల గురించి రోగులను నేరుగా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో శానిటేషన్, సివిల్, ఎలక్ట్రికల్, వాటర్, ఎక్విప్మెంట్, తదితర సమస్యలను అధిగమించుటకు, వివిధ విభాగాల ప్రభుత్వ ఇంజనీరింగ్ అధికారులతో నియమించిన బృందం, పీఎంఎస్ఎస్ వై ఆసుపత్రిలో శాశ్వత ప్రాతిపదికన అవసరమగు సదుపాయాల కల్పనతో పాటు ఎంజీఎం ఆసుపత్రిలో అత్యవసరంగా కావలసిన అవసరాలపై క్షేత్రస్థాయిలో కూలంకషంగా పరిశీలించి జూన్ 6వ తేదీ నాటికి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఫార్మసీలో ఈ ఔషధీ ప్రకారం మందుల నిల్వలను పరిశీలించారు. ఆసుపత్రిలో హిటింగ్ వెంటిలేషన్ ఏర్ కండిషన్ సిస్టం మరమ్మతులతోపాటు ఆపరేషన్ థియేటర్లలో ఏయిర్ కండిషన్లు ఏర్పాటు చేయాలని, 5 అంతస్తులు గల ఆపరేషన్ థియేటర్ జూన్ 10వ తేదీ లోగా రోగులకు సేవలు అందించుటకు అందుబాటులోకి రావాలని ఆదేశించారు. డయాలసిస్ కేంద్రంలో అదనంగా పెంచిన ఏడు పడకలు, బ్లడ్ ప్యూరిఫైయింగ్ థియేటర్, రోగులు వారి అటెండెన్స్ ల కొరకు షెడ్, ఇందిరా మహిళా క్యాంటీన్ ను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కేఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి, డాక్టర్ మురళి, జడ్పీ సీఈఓ రామిరెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి పుష్పలత, ఎన్పిడిసిఎల్ ఎస్ ఈ గోపాల్ రెడ్డి టీజీ ఈడబ్ల్యూఐడిసి, టీజీఎంఐడిసి, ఇరిగేషన్ శాఖల ఈ ఈ లు ప్రసాద్ రవీందర్ సునీత, సంబంధిత శాఖల అధికారులు డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రం గా ఉంచుకోవాలి

: బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే

వంద రోజుల ప్రణాళిక అమలులో భాగం గా 6,9 వ డివిజన్ లో క్షేత్ర స్థాయి లో సందర్శన.

**వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త** పరిసరాలను పరిశుభ్రం గా ఉంచుకోవాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే వరంగల్ నగర ప్రజలను కోరారు. వంద రోజుల ప్రణాళిక అమలులో భాగం గా బుధవారం 6,9 వ డివిజన్ లోని కిషన్ పుర కాకతీయ కాలనీ ప్రాంతాల్లో కార్పొరేటర్ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయి లో సందర్శించి నిర్వహించిన స్వచ్ఛ ర్యాలీ లో పాల్గొన్నారుఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య అవగాహన లో భాగం గా వర్షాకాలం నేపథ్యం లో సీజనల్ వ్యాధులు ప్రబల కుండా పరిసరాలను శుభ్రం గా ఉంచుకోవాలని తడి పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ స్వచ్ఛ ఆటో లకు అందించడం దిన చర్యగా అలవాటు చేసుకోవాలని వ్యాపారాలు నిర్వహించే దుకాణ దారులు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని ప్రతి రోజు నగర వ్యాప్తం గా పరిశుభ్రమైన నీటిని అందజేయడానికి నీటి సరఫరా సిబ్బంది క్లోరిన్ పరీక్ష లు నిర్వహించి నీటి లో పి పి ఎం స్థాయి లను నిర్ధారించిన తరువాతే నీటి సరఫరా చేస్తారని జీ డబ్ల్యూ ఏం సి పరిధిలోని ప్రాంతాలను నివాస యోగ్యమైన స్థిరమైన కార్యాచరణకు అనుకూలమైన నగరంగా తీర్చిదిద్దేందుకు వంద రోజుల కార్యచరణ ప్రణాళిక కొనసాగుతుందని పరిసరాలను శుభ్రంగా ఉంచడానికి స్థానిక ప్రజలను భాగస్వాములను చేసి స్వచ్ఛ ప్రతిజ్ఞ లను నిర్వహించి ప్రజలకు అవగాహన కలిగించడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య సిబ్బంది గోడ ప్రతులు కరపత్రాల ద్వారా శానిటేషన్ తీరు పై అవగాహన కలిగించి ఇందుకు సంబంధించిన స్టికర్ లను గృహాలకు అతికించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చీకటి శారద సి ఎం హెచ్ ఓ డా. రాజారెడ్డి బల్దియా వెటర్నరీ వైద్యులు డా. గోపాల్ రావు ఎం.హెచ్.ఓ డా. రాజేష్ ఏ ఈ హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.



వరంగల్ వార్త

# ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను పంపిణి చేసిన ఎంపిడిఓ

...ప్రభాత వార్త ఎల్క తుర్తి



మండల కేంద్రములో ఇటీవల ఇందిరమ్మ ఇండ్ల కు సంబంధించిన గ్రామ కమిటీల ద్వార ఏర్పాటు చేసి సెలెక్ట్ చేసిన ఇండ్లు లేని నిరుపేదలకు మండల పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి దారులకు బుదవారం రోజున ఆయా గ్రామాలలోని కమిటీల ద్వారా ఎప్పిక చేసిన వారికి పట్టాలను ఎంపిడిఓ ఎన్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పంపిణీ చేసినారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన అనుఫ్ తో పాటు ఎంపిడిఓ ఎన్ విజయ్ కుమార్ ఈ ఓ అర్డి రావి బాబు సూపర్డెంట్ రమేషు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి డాక్టర్ రమేష్ తంగళ్ళపల్లి రమేష్ వివిధ గ్రామాల నుండి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా నాయకులు మండల నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు..

# ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ

*భీమదేవరపల్లి జూన్ 4 ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను పేదలకు పంపిణీ చేశారు. బుధవారం రోజున ప్రైవేట్ సమావేశ మందిరంలో ఎంపీడీవో వీరేశం అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ హాజరయ్యారు. భీమదేవరపల్లి మండల పరిధిలోని 22 గ్రామాలకు చెందిన ఇంద్రమ్మ కమిటీల ద్వారా ఎంపికైన అర్హులైన నిరుపేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ ఎమ్మార్వో రాజేష్ చేతుల మీదుగా అందజేయడం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రాజేష్ ఎంఈఓ సుజాత రాణి ఎంపీ ఓ నాగరాజు హౌసింగ్ ఏఈ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టంపల్లి ఐలయ్య, తో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు మహిళలు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు

# నిల్వ నీటిలోనే దోమల ఉత్పత్తికి ఆస్కారం

*వరంగల్ కలెక్టరేట్ జూన్ 4 ప్రభాతవార్త:*

నీరు నిల్వవున్న చోటనే దోమలు ఉత్పత్తి అయి ప్రజల్ని అనారోగ్య మునకు గురి చేస్తున్నాయని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు బుధవారం రోజున డివిజన్లోని నాన మియా తోట కరీమాబాద్ కరెంట్ ఆఫీస్ తదితర ప్రాంతాలలో మహానగర పాలక సంస్థ మలేరియా విభాగం ఆధ్వర్యంలో ఆటో ద్వారా ఫాగింగ్ చేసే విధానాన్ని పరిశీ లించినారు. ఇటీవల కురుస్తున్న వర్షాల వలన గుంతల్లో నీరు నిలిచి ఉండడం ఇంటిలోని అక్కరు రాని వస్తువులలో పేరుకుపోయిన వర్షం నీటిని వెంటనే పారబోయాలని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి ప్రజలను కోరినారు ప్రతి ఇంట చెత్తాచెదారాన్ని ఖాళీ ప్రదేశంలో వేయకుండా మహా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రతి ఇంటింటికీ సేకరిస్తున్న స్వచ్ఛ ఆటో వాహన దారునికి అప్పజెప్పాలని ఆయన కోరారు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు మరుపల్ల గౌతం కార్తికేయ మలేరియా సిబ్బంది ఉన్నారు.



# పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక

## - ఎమ్మెల్యే కడియం శ్రీహరి

*రఘునాథపల్లి, జూన్ 4 ప్రభాతవార్త :*

అధికారులు ఒకటికి రెండుసార్లు పరిశీలించాకే లబ్ధిదారుల ఎంపిక జరిగిందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మొదటి విడతలో రాని అర్హులకు రెండవ విడతలో అవకాశం ప్రభుత్వం కల్పిస్తుందని నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హామీ ఇచ్చారు. బుధవారం రఘునాథపల్లి మండలంలోని నిడికొండ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర గార్డెన్‌లో అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ప్రొసీడింగ్ కాపీలను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో ఎక్కడా నేను జోక్యం చేసుకోలేదని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక పూర్తి బాధ్యత స్థానిక నాయకులకే అప్పగించానని, ఇంత పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ఎప్పుడు జరగలేదని, నియోజకవర్గంలో ఇల్లులేని నిరుపేదలకు పక్కాఇల్లు ఇచ్చి వారి స్వంత ఇంటి కల సాకారం చేసే ప్రయత్నం చేస్తున్నానని కడియం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 22వేల 500కోట్లతో 4లక్షల 50వేల ఇళ్ల నిర్మాణం చేపట్టిందని తెలిపారు. అందులో భాగంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో 175కోట్లతో 3వేల 500ఇల్లు నిర్మించబోతున్నట్లు వెల్లడించారు. ఇందులో ఒక్కో ఇంటికి 5లక్షల చొప్పున నాలుగు విడతలలో లబ్ధిదారులకు అందించనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు అతీతంగా, అత్యంత



పారదర్శకంగా జరిగిందన్నారు. అధికారులు గ్రామాలలో లబ్ధిదారులను, గ్రామస్తులను వెంట పెట్టుకొని ఒకటికి రెండుసార్లు సర్వే చేసి ఎంపిక చేశారన్నారు. నియోజకవర్గంలో మొత్తం 18వేల దరఖాస్తులు వస్తే 9వేల మందిని అర్హులుగా గుర్తించారని తెలిపారు. ఐతే అందరికీ ఒకేసారి ఇల్లు రావని, మొదటి విడతలో రాని వాళ్లకు రెండవ విడతలో అవకాశం వస్తుందని, అధైర్యపడవద్దని అర్హులైన వారికీ ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. కావాలని కొంతమంది రాజకీయం చేయాలని చూస్తున్నారన్నారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరూ ఒక్కరూపాయి కూడా లంచంఇవ్వాల్సిన అవసరం లేదని, ఎవరైనా డబ్బులు అడిగితే నాకు చెప్పాలని వాళ్ళపని నేను చూస్తానని చెప్పారు. ఇల్లు ఇవ్వడంతోనే కాదు గృహ ప్రవేశం చేసేవరకు బాధ్యత తీసుకోవాలని సూచించారు. సన్నబియ్యం, ఇందిరమ్మ ఇల్ల పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని తెలిపారు. 10ఏళ్లలో ఏమీ చేయలేనివారు ఏడాదిన్నర లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. పార్టీని ఎవరు విమర్శించినా సమర్థవంతంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. వ్యక్తిగత హోదాలకు పోకుండా పార్టీ కోసం పని చేయాలని సూచించారు. జులై నెలలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం ఉందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీని బలోపేతం చేయడంతో పాటు చురుకైన కార్యకర్తలకు నాయకత్వం అందించేందుకు పార్టీ కృషి చేస్తుందన్నారు. మండల పార్టీ అధ్యక్షులు జడ్పిటిసి, ఎంపిపిలను, గ్రామ పార్టీ అధ్యక్షులు సర్పంచ్, ఎంపిటిసి లను గెలిపించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. చురుకైనా నాయకత్వాన్ని ప్రోత్సహించాలని అన్నారు. రాబోయే రోజులలో పార్టీకి నమ్మకంగా పని చేసే నాయకత్వం అవసరం ఉందని తెలిపారు. నాకు కావాల్సింది పని చేసే వాళ్ళు, ప్రజల మన్ననలు పొందే వాళ్ళు మాత్రమేనని స్పష్టం చేశారు. మీరు ఎవరు తప్పు చేయవద్దు నాకు తప్పుడు పేరు తీసుకురావద్దు అని, అవినీతికి పాల్పడవద్దు నన్ను అబాసుపాలు చేయవద్దని కోరారు. మన లక్ష్యం ఒక్కటేనని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవాలని, పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం మాత్రమేనని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రోహిత్‌సింగ్, జనగామ ఆర్డివో కే.గోపిరామ్, హౌసింగ్ పీడీ ఆంబోతు మాత్రునాయక్, తహసీల్దార్ ఎండి.మోసిన్, ఎంపిడివో గార్లపాటి శ్రీనివాసులు, ఇతర అధికారులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# భూభారతితో రైతుల భూ సమస్యలు పరిష్కారం

*బచ్చన్నపేట, జూన్ 4 ప్రభాతవార్త :*

భూభారతి రెవెన్యూ సదస్సులతోనే రైతుల భూ సమస్యలు పరిష్కరించబడతాయని తహసీల్దార్ ఫణి కిషోర్ తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని బండనాగారం, సాల్వాపూర్ గ్రామాల రైతు సదస్సులోవారు మాట్లాడుతూ రైతులు భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం 2025 అమల్లో భాగంగా మండలంలోని రెవెన్యూ గ్రామాలలో భూభారతి రైతుసదస్సులను గ్రామాల వారీగా నిర్వహించడం జరుగుతుందన్నారు. రైతులు తమ భూమి రికార్డుల తప్పులను, అర్హత ఉండి రెవెన్యూ రికార్డుల యందు పేర్లు నమోదు కాకపోయినను, మరే ఇతర భూ సమస్యలు ఉన్నా రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు చేసుకుంటే క్షేత్రస్థాయిలో భూమిని పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బుధవారం బండనాగారం, సాల్వాపూర్, రెవెన్యూ సదస్సులు జరిగాయన్నారు.నేడు 5న కేశిరెడ్డిపల్లి , మన్సాన్ పల్లి, 6న కొన్నే, 9న తమ్మడపల్లి, లింగంపల్లి, 10న పోచన్నపేట దబగుంటపల్లి, 11న చిన్న రామన్ చర్ల ,12న నారాయణపురం, పుల్లగూడ, 13న పడమటి కేశవాపూర్, నాగిరెడ్డిపల్లి, 16న కట్కూర్, గంగాపూర్, 17న ఆలింపూర్, ఇటుకలపల్లి, 18న బచ్చన్నపేట,




రామచంద్రాపూర్, 19న లక్ష్మాపూర్, 20న కొడవటూర్ తేదీలలో ఉదయం 9.30గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటీ స్రవంతి, ఎంఆర్ఐ వంశీకృష్ణ , ఏఆర్ఐ మునివర్, రెవెన్యూ సిబ్బంది, గ్రామ రైతులు పలువురు పాల్గొన్నారు.

# పునర్విభజన హామీల అమలుకోసం పోరాడుతాం: సిపిఐ

*నర్మెట, జూన్ 4 ప్రభాతవార్త :*

పునర్విభజన సందర్భంగా ఇచ్చిన హామీల అమలు కోసం కేంద్ర ప్రభుత్వంతో పోరాడుతామని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. జనగామ జిల్లా మహాసభ ముగింపు సందర్భంగా నర్మెట మండలకేంద్రంలోని వినాయక గార్డెన్స్ లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు పార్టీ సుగుణమ్మ ఎర్రజెండాను ఎగరవేసిన అనంతరం




జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి, సహాయ కార్యదర్శిగా ఆకుల శ్రీనివాస్, ఆది సాయన్న నియమితులయ్యారు. విభజన చట్టంలో తెలిపిన విధంగా బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని జనగామ నుండి హైదరాబాదు వరకు ఇండస్ట్రియల్ కారిడార్ ప్రకటించాలని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గుగులో సఖి, మోత శ్రీశైలం, చొప్పరి సోమయ్య, యాదగిరి, సముద్రాల రాజు జువారి రమేష్, జీడి ఎల్లయ్య, నీల కనకయ్య, బోనగిరి కుమారస్వామి, పాతూరి ప్రశాంత్‌రెడ్డి, చామకూర యాకోబు తదితరులు పాల్గొన్నారు.

# కోడూరు శివకుమార్ ఆర్థికసాయం

*బచ్చన్నపేట, జూన్ 4 ప్రభాతవార్త:*

పేదింటి వివాహానికి పెద్దన్నల కోడూరు శివకుమార్ గౌడ్ ఆర్థిక సహాయం అందించారు. బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన చెక్క కల-కనకయ్య కూతురు శిరీష శ్రీకాంత్ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి పెళ్లి కానుకగా రూ.5వేలు ఆర్థికసాయంను కోడూరు శివకుమార్ గౌడ్ అందించారు. ఈసందర్భంగా పేద కుటుంబాలకు ఎన్నింటికో ఆర్థిక సాయం అందించడమే పనిగా పెట్టుకున్న శివకుమార్ గౌడ్‌ను పలువురు అభినందించారు.వివాహానికి హాజరైన వారిలో కురాము కనకయ్య, యాట సత్తయ్య, చెవిటి శ్రీకాంత్, ఉప్పరి రఘుపతి, పసుల విట్టల్, ఖురాము రాములు, యాట శ్రీనివాస్, చిలుక నరసయ్య, పెరుమాండ్ల ఆనందం తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



## భూ భారతిలో ప్రతిఒక్క భూ సమస్య పరిష్కరించాలి

*లింగాలఘణపురం, జూన్ 4 ప్రభాతవార్త:*



బుధవారం భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ లింగాల ఘన్పూర్ మండలంలోని చీటూర్ గ్రామాన్ని సందర్శించి సదస్సు నిర్వహణ తీరును పరిశీలించారు. సదస్సులో ప్రతీఒక్కరూ అందించిన దరఖా స్తును పరిశీలించి పరిష్కార దిశగా కృషిచేయాలన్నారు. రైతుల సమస్యలను ముందుగా అర్థం చేసుకోవాలన్నారు. హెల్ప్ డెస్క్ సహకారంతో దరఖాస్తులను ఎటువంటి తప్పులు దొర్లకుండా పూర్తి చేసి వెంటనే పరిష్కరించాలన్నారు.అనంతరం స్టేషన్ ఘన్పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరితో లింగాలఘన్పూర్‌లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భూ సమస్యలు పరిష్కరించేందుకే భూ భారతి

*రఘునాథపల్లి, జూన్ 4 ప్రభాతవార్త :*



అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలు పరిష్కరించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకొచ్చిందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. బుధవారం కలెక్టర్ రఘునాథపల్లి మండలం ఇబ్రహీంపురం గ్రామాన్ని సందర్శించి భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహణ తీరును పరిశీలించారు. వారసత్వం, సాదా బైనామా దరఖాస్తులు ఎక్కువ వచ్చినట్లు తహసీల్దార్ కలెక్టర్‌కు తెలిపారు..తహసీల్దార్ మోసిన్ ను దరఖాస్తుల స్వీకరణపై కలెక్టర్ వివరణ కోరగా 59దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ కు వివరించారు. సదస్సు యొక్క విశిష్టత గ్రామంలో ప్రతీఒక్కరికి తెలియజేయాలని కలెక్టర్ చెప్పారు. ఈ సందర్భంగా మోర్తాల మహేందర్ పిర్యాదు మేరకు అతని తల్లి రాధమ్మ ను రప్పించి కుటుంబ వివాదం త్వరగా పరిష్కరించు కోగలిగితే భూ సమస్య కూడా త్వరగా పరిష్కరిస్తామని కలెక్టర్ తెలియజేసారు. సాధ్యమైనంత వరకు సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. రికార్డులను పరిశీలించారు. హెల్ప్ డెస్క్ ను సందర్శించి దరఖాస్తులను వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మోసిన్ రెవెన్యూ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి



*నర్మెట, జూన్ 4 ప్రభాతవార్త :*

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ కలకుంట్ల వెంకట రామానుజాచార్యులు అన్నారు. హనుమంతాపూర్ లో బుధవారం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో రైతుల నుండి 89వినతిపత్రాలను స్వీకరించిన ఆయన మాట్లాడారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారికి తెలిపారు. నేడు మల్కపేట గ్రామపంచాయతీలో సదస్సు నిర్వహిస్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో డిటి కురికాల వేణు, ఎస్ఏ కళాటి యాదయ్య, ఎంఆర్ఐ సింగారపు సాయిబాబా, జేఏలు స్వాతి, బాలకృష్ణ, రాజశ్రీ, సాయి వెంకటేష్, ఆర్ఏలు డి.కవిత, జేఏ రాజకుమార్, రైతులు పాల్గొన్నారు.

# సాగులో అధిక యూరియా వాడకాన్ని తగ్గించాలి

నల్లబెల్లి, జూన్ 4, ప్రభాతవార్త



వ్యవసాయ సాగులో అధిక యూరియా వాడకాన్ని అన్నదాతలు తగ్గించి భూసారాన్ని పెంచుకోవాలని ప్రొఫేసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల వ్యవసాయాధికారి బన్న రజిత అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వ్యవసాయ శాస్త్రవేత్తలు, డా.వీరన్న, డా.వెంకన్నలు మాట్లాడుతూ రైతులు అధిక యూరియా సాగులో వాడటం తగ్గించుకొని శాస్త్రీయ పద్ధతిలో వ్యవసాయ సాగు చేయాలని వారు సూచించారు. అదేవిధంగా యూరియాతో పాటు నీటి పారుదల నీటి వినియోగాన్ని తగ్గించడానికి వ్యవసాయ ఇన్‌పుట్‌ల బిల్లులను జాగ్రత్త చేయడంపై రైతులకు అవగాహన కల్పించారు. పురుగుల మందుల అధిక వాడకాన్ని నివారించి చెట్ల పెంపకం, సంబంధించిన భూసార పరీక్షల ప్రాముఖ్యత, సేంద్రీయ ఎరువుల వాడకం, నేలసారాన్ని మెరుగుపరచడానికి వచ్చే ఎరువు పంటలను పండించడం పంట మార్పిడి విధానం లాంటి పద్దతులపై కరపత్రాన్ని ఆవిష్కరించి ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండల వ్యవసాయాధికారి రజిత మాట్లాడుతూ వరి కొయ్యలు కాల్చకూడదని ఆ కొయ్యలను పొలంలోనే పచ్చిరొట్టెగా మలుచుకోవాలన్నారు. సాగుకు సంబంధించిన పంటను ఎప్పటికప్పుడు అన్నదాతలు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆమె మండల రైతులను కోరారు.

## అన్ని వర్గాల చూపు బిజెపి వైపు

**-గోగుల రాణాప్రతాప్‌రెడ్డి**

నల్లబెల్లి, జూన్ 4, ప్రభాతవార్త



దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న భారతీయ జనతా పార్టీ ప్రధాని నరేంద్రమోడిని చూసి నర్సంపేట నియోజకవర్గ అన్ని వర్గాల ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణాప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రుద్రగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పిండి ఐలయ్య, ఈర్ల పెద్దరవి, బిఆర్ఎస్ పార్టీకి చెందిన మట్టెవాడ బాబు, గుగులోతు హర్షిత్‌లు బిజెపి మండల అధ్యక్షుడు తడుక వినయ్‌గౌడ్ ఆధ్వర్యంలో రాణా ప్రతాప్‌రెడ్డి సమక్షంలో బిజెపిలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన రాణా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యామ్నాయం బిజెపి అని ప్రజలు గ్రహించి భారతీయ జనతా పార్టీలో చేరుతున్నారని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో రాభోయే ప్రభుత్వం బిజెపిదే అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కౌడగాని రాజేందర్, గులోతు రామ్‌దాస్, నల్లబెల్లి సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేయండి

నర్సంపేట, జూన్ 4, ప్రభాతవార్త

డా.బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివలయంలో జూన్ 5న గురువారం మధ్యాహ్నాం 3గంటలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరుగుతు మంత్రి వర్గ సమావేశంలో ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేస్తూ కీలక ప్రకటన చేయాలని ఆర్టీసి నర్సంపేట డిపో జేఏసీ చైర్మన్ కే.రంగయ్య, వైస్ చైర్మన్ గొలనకొండ వేణు, సీఎం రేవంత్‌రెడ్డికి బుధవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో తొలిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని 40వేల మంది యావత్ ఆర్టీసి కార్మికులు, వారి కుటుంబ సభ్యులు సహా విశేష కృషి చేశామని, గెలుపులో భాగస్వామ్యం అయ్యాయని గుర్తు చేశారు. ఆర్టీసి ప్రభుత్వం విలీనం అయితే తమ జీవితంలో అద్భుతం జరుగుతుందని, కార్మికులు ప్రతి రోజు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారని ఆర్టీసి కార్మికు ఆత్మ గౌరవం అయినటువంటి ప్రభుత్వం విలీనం అడుగు దూరంలో ఆగిందని, దాన్ని కేబినెట్ సమావేశంలో విలీనం చేయాలని ఆయన కోరారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎస్ఐ

దుగ్గొండి, జూన్ 4, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు బైగాని వీరస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. మృతుడి కుటుంబాన్ని కుమారుడు బైగాని రఘును స్థానిక ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు బుధవారం పరామర్శించి ఓదార్చారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకొని మనోధైర్యం కల్పించారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన పిసిసి సభ్యులు

నర్సంపేట, జూన్ 4, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణానికి చెందిన 19వ వార్డుకు చెందిన మండల యాదగిరి మరణించగా వారి మృతదేహానికి టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ నివాళ్లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్, వరంగల్ జిల్లా ఓబీసీ చైర్మన్ ఓర్సు తిరుపతి, మాజీ వైస్ ఎంపిపి చింతల సాంబరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్‌రెడ్డి, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్, మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు మెరుగు సాంబయ్య, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి నాడెం నాగేశ్వర్లు, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, 8వ వార్డు అధ్యక్షులు గిరగాని రమేష్, 16వ వార్డు ఇంచార్జి బాణాల శ్రీనివాస్, 5వ వార్డు వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పు అశోక్, మాజీ వార్డు మెంబర్ గాజుల రమేష్, కొంకీస కిరణ్‌గౌడ్, రచ్చ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాషాడ నక్షత్రంలో దివ్యపడిపూజ

నర్సంపేట, జూన్ 4, ప్రభాతవార్త



పట్టణంలో బుధవారం శ్రీధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం ప్రాంగణమందు ఆలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌గుప్త ఆదేశాల మేరకు ఉత్తరాషాడ నక్షత్రంలో అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలు నిర్వహించగా ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్ ఆధ్వర్యంలో దాతలుగా తక్కలపల్లి ప్రభాకర్‌రావు లక్ష్మి, బాదం అనిల్‌కుమార్, ఇందు దంపతులు కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో పాల్గొనగా స్వామివారికి అభిషేకాలు చేస్తూ మహాన్నదానం నిర్వహించారు. ఈ ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా, కోశాధికారి దొడ్డ రవీందర్‌గుప్తా, ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్‌రెడ్డి, ఆలయ స్థల దాతలు విశిష్ట దాతలు నిత్య అన్నదాతలు శ్రీరాం ఈశ్వరయ్య, ఇరుకుల్ల వీరలింగం, వంగేటి గోవర్ధన్, భూపతి లక్ష్మినారాయణ, బండారుపల్లి చెంచారావు, ఇరుకుల్లా శ్రీనివాస్, మాధవశంకర్, దొడ్డ వేణు, మల్యాల శ్రీవాణి, శ్రీకర్, కార్తికేయ బ్రాహ్మణి, పుల్లూరి సదానందం, పద్మ సతీష్‌రావు, పూర్ణిమ, అశ్విత, అక్షిత, రుక్మిణి, హిమబిందు, మాధవరావు, రశ్విత, వెంకటేశ్వర్లు, మానస, శ్రీకృతి, శ్రీనిక, ఆలయ గుమస్తా దేశిరాము, గురుస్వాములు, అర్చకులు, గందె రమేష్, మర్రి యాదగిరి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## సాగు మెలకువలపై రైతులకు అవగాహన

నర్సంపేట, జూన్ 4, ప్రభాతవార్త



మండలంలోని మహేశ్వరం గ్రామపంచాయతీలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమాన్ని నిర్వహించి సాగులో మెలకువలపై రైతులకు అవగాహన పరిచారు. ఈ కార్యక్రమంలో డా.వీరన్న రైతులకు ప్రధానంగా తక్కువ యూరియా వాడకం, సిఫార్సు, మేరకు రసాయనాలవ ఆడకం, పంట మార్పిడి, తక్కువ నీరు వడకం, చెట్లు పెంచడం తదితర విషయాలపై రైతులకు అవగాహన కల్పించారు. వానాకాలం 2025 ఎటువంటి వరి విత్తనం ఎంచుకొండి, తెగులును నిర్వహణ, కలుపు నిర్వహణ రైతులు అడిగిన సందేహాలను అంశాల వారిగా వివరించారు. ఈ కార్యక్రమంలో డా.శ్రావణ్‌శాస్త్రవేత్త, కీటకాలు, తెగుళ్ల వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు. తెగులు ఎలా సోకుతుంది. నివారణ గురించి తెలిపారు. మండల వ్యవసాయాధికారి కృష్ణకుమార్ విత్తనాల ఎంపికలో రైతులు జాగ్రత్తలు పాటించాలని, విత్తన రైతులు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని, బిల్లులను పంట కాలం బధ్రపరుచుకోవాలన్నార. ఫ్యాక్స్ నర్సంపేట చైర్మన్ బొబ్బల రమణారెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి వివేక్, రైతులు పాల్గొన్నారు.

## నూతన సిఐని కలిసిన స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు

నర్సంపేట, జూన్ 4, ప్రభాతవార్త



పట్టణంలోని పోలిస్టేషన్‌లో నూతనంగా విధుల్లో చేరిన పట్టణ సిఐ రఘుపతిరెడ్డిని స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో స్కరించారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించే సేవా కార్యక్రమాలకు తమ వంతు పూర్తి సహాయ సహకారాలు అందించాలని టౌన్ సిఐని కోరారు. ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ స్వచ్ఛంధంగా పేద ప్రజలకు సేవలు అందిస్తూ ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహించే స్వచ్ఛంద సంస్థలకు తమ వంతు పోలిసు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని తన వంతు పూర్తి సహకారం అందిస్తానని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతిభా సంస్థ నిర్వాహకులు, వినియోగదారులు, సమాచార కేంద్రం జిల్లా అధ్యక్షులు గిరగాని సుదర్శన్‌గౌడ్, స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, ఏఎస్ఆర్ సంస్థ నిర్వాహకులు ఎర్రబోయిన రాజశేఖర్, స్వచ్ఛం వాలంటీర్ కాసుల వెంకటాచారి, గన్‌మెన్ మోహన్, పోలిస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గంగాదేవికి పూజలు

**జంతువును గావుపట్టిన మందెచ్చు కులస్తులు**

నల్లబెల్లి, జూన్ 4, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని బత్తిని మధు వ్యవసాయ భూమిలో యాదవకులస్తుల ఆధ్వర్యంలో గంగాదేవి పూజను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ పూజలో భాగంగా ముందుగా జంతుబలి కార్యక్రమంలో భాగంగా గొర్రె పిల్లను మందెచ్చు కులస్తులచే గావు పట్టే కార్యక్రమాన్ని చేపట్టారు. పాడిపంట, గొర్రెలు, మేకల అభివృద్ధి అధికంగా జరుగాలని కోరుతూ ఈ పూజలు నిర్వహించినట్లు వారు తెలియజేశారు. అనంతరం బలి రక్తాన్ని చేనులో చల్లారు.

# భూ భారతి తో పదేళ్ల నిరీక్షణకు తెర

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

## రైతులకు భూభారతి గొప్పవరం



చిట్యాల, జూన్ 4 ప్రభాతవార్త :

గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టర్ తో భూమి సమస్యలు పరిష్కారం కాలేదని, పదేళ్లుగా సతమతమైన రైతాంగానికి భూభారతి ద్వారా రైతుల సమస్యకు తెరపడనుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలో చల్లగరిగ గ్రామంలో బుధవారం తహసిల్దార్ ఇమామ్ బాబా షేక్ అధ్యక్షత న భూభారతి రెవిన్యూ చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలో భాగంగా ధరణి పోర్టర్ ను రద్దుచేసి భూభారతి రెవిన్యూ చట్టాన్ని తీసుకువచ్చి రైతుల భూ సమస్యలను పరిష్కరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు పరుస్తున్నట్లు చెప్పారు. భూభారతిలో ఎ లాంటి అవకతవకలు లేకుండా భూ సమస్యలను పరిష్కరించి, అర్హులైన రైతులకు పట్టాలు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు . తాహ సిల్దార్, స్థాయి నుంచి ఆర్డీవో వరకు రైతుల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి పట్టాలు ఇవ్వడమే ధ్యేయంగా నేడు ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని స్పష్టం చేశారు. అవకతవకలు, అక్రమాలకు పాల్పడే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో రైతులు పట్టాలకు నోచుకోక, బ్యాంకు రుణాలు, రైతుబ ంధు, రైతు ఇన్సూరెన్ లను నోచుకోక అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు చెప్పారు. భూములకు సంబంధించిన ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా భూ భారతి పనిచేస్తుందని స్పష్టం చేశారు. అర్హులైన రైతులు తమ సమస్యలను ఫిర్యాదుల ద్వారా అందించి, ఉచితంగా పట్టాలు పొందాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమం ఈనెల 20 వరకు కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డిఓ రవి, మార్కెట్ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, రెవిన్యూ సిబ్బంది , రైతులు పాల్గొన్నారు.

## సమగ్ర కార్యాచరణతో అధికారులంతా హాజరు కావాలి

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



వరదల సన్నద్ధతపై 5వ తేది గురువారం సాయంత్రం 3 గంటలకు ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో నిర్వహించనున్న సన్నద్ధత సమావేశానికి అన్ని శాఖల అధికారులు సమగ్ర కార్యాచరణ ప్రణాళికలతో సకాలంలో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. వర్షాకాలంలో రానున్న వరదలపై ముందస్తు రక్షణ చర్యలు తీసుకునే ఉద్దేశంతో 5వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు సమావేశం ఏర్పాటు చేయబడినట్లు తెలిపారు. ఈ సమావేశానికి జిల్లాలోని అన్ని లైన్ శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. వరదల పట్ల సకాలంలో స్పందించే విధంగా సంబంధిత శాఖల మధ్య సమన్వయం కోసం ఈ సమావేశం నిర్వహించబడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### నూతనంగా నిర్మించిన ఆరోగ్య కేంద్రాలు పరిశీలన

### జిల్లా వైద్యాధికారి ఎన్ మధుసూదన్

టేకుమట్ల జూన్ 04 ప్రభాతవార్త



రాబోయే వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధుల పట్ల ఉండాలని అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎన్ మధుసూదన్ అన్నారు. ఈ సందర్భంగా వెలిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. టేకుమట్ల, గర్మిళ్లపల్లి, వెలిశాల లో నూతనంగా నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రాలను త్వరలో ప్రారంభించడం కొరకు అన్ని వసతులు, సౌకర్యవంతంగా ఉన్నాయా అని జిల్లా వైద్య అధికారి ఎన్ మధుసూదన్ పరిశీలించారు. ఆకస్మిక తనిఖీలలో భాగంగా వెలిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని అన్ని రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఆరోగ్య కేంద్రాల్లో మందుల కొరత లేకుండా చూసుకోవాలని, సీజనల్ వ్యాధులపై ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని పలు సూచనలు సలహాలు ఆయన చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రియాంక, హెల్త్ సూపర్వైజర్ విజయ, ఫార్మసిస్ట్ విద్యాసాగర్, స్టాఫ్ నర్స్ చిత్ర ఎల్.డి కంప్యూటర్ రమేష్, ఏఎన్ఎం సంగీత,మంజుల, తదితరులు పాల్గొన్నారు.



## కేజీబీవీలలో బాలికల నమోదును పెంచాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో విద్యను బలోపేతం చేయుటలో భాగంగా నమోదు సంఖ్యను పెంచాలని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లను ఆదేశించారు.బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా విద్యాశాఖ అధికారితో కలిసి 12మంది కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లతో జూమ్ మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ మాట్లాడుతూ బాలికల విద్యను బలోపేతం చేయవలసిన అవసరం ఉందన్నారు అందుకొరకు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఆరవ తరగతి నుండి ఇంటర్ వరకు భద్రతతో కూడిన విద్య లభిస్తున్నందున బాలికలను అత్యధికంగా నమోదు చేయవలసిన బాధ్యత ప్రత్యేక అధికారులపై ఉందన్నారు.ప్రణాళికా పరంగా ముందుకు పోవాలని లక్ష్యాలను నిర్దేశించుకోవాలని బడిబాటను ఎంచుకొని గ్రామసభల్లో ప్రజలకు తెలియజేయాలన్నారు.ఇంటర్ ఫలితాలను అడిగి తెలుసుకుంటూ పదవ తరగతి పాసైన విద్యార్థినులు కేజీబీవీలోనే ఇంటర్‌లోని వివిధ కోర్సులలో చేరే విధంగా ప్రోత్సహించాలన్నారు. నిర్ణీత నమోదుకు తక్కువ కాకుండా విద్యార్థుల సంఖ్య పెంచుటకు బోధన సిబ్బంది కృషి చేయాలన్నారు కేజీబీవీల ద్వారా అందించే నాణ్యమైన ప్రమాణాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో తెలియ చెప్పాలని కేజీబీవీ కల్పించే సౌకర్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కేజీబీవీ పాటించే నాణ్యత ప్రమాణాలను ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా విస్తృత ప్రచారం చేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లావిద్యాశాఖ అధికారి భోజయ్య, గర్ల్స్ చైల్డ్ అభివృద్ధి అధికారి గౌసియా బేగం, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త

## బిజెపి మండల స్థాయి కార్యవర్గం ఎన్నిక

### ప్రధాన కార్యదర్శులుగా శ్రీకాంత్, రాకేష్ లకు చోటు

చిట్యాల, జూన్ 4 ప్రభాతవార్త:





బిజెపి చిట్యాల మండల శాఖ కార్యవర్గాన్ని పూ ర్తిస్తాయి లో బుధవారం నియమించారు. బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి , రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తి రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఏడు నూతల నిశిధర్ రెడ్డి ఆదేశాల మేరకు మండల స్థాయి కార్యవర్గాన్ని ఏకగ్రీవ ంగా ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ తెలిపారు. ఉపాధ్యక్షులుగా మాచర్ల రఘు, నల్ల శ్రీనివాస్ రెడ్డి, సుధ గాని శ్రీనివాస్, చింతల రాజేందర్ లను నియమించినట్లు చెప్పారు. ప్రధాన కార్యదర్శులుగా మైదం శ్రీకాంత్, రావుల రాకేష్ లను , కార్యదర్శులుగా కుసుంబా సుందర్, చిన్నవేని సంపత్, అనుప మహేష్, వల్లాల నిరోషా లను, కోశాధికారిగా పెరుమండ్ల అనూష, కార్యవర్గ సభ్యులుగా గాజా నరేష్, ఉమ్మన వేణి రాజేష్, బుర్ర తిరుపతి, గుగులోతు వెంకన్న, గజనాల రవీందర్, ఒదెల శ్రీహరి, బావు బుగులయ్య, రాజేందర్, రమేష్, సాదా సదానందం, మార్తా అశోక్, గుర్రపు రవీందర్, బుర్ర సాంబయ్య, పంచిక స్రవంతి, రాయిని మమత, మైదం శ్రావ్యా, కరుణ, విజేందర్, వెంకటేశ్వర్లు, బిక్షపతి, మహేందర్, సంధ్యారాణి , రాజు, నరేష్, శ్యాంసుందర్, చాడా సమ్మిరెడ్డి, జంగా మధుకర్, యాదన్న గట్టయ్య లను ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ తెలిపారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

చిట్యాల, జూన్ 4 ప్రభాతవార్త:



మండలంలోని పలు గ్రామాలలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన దాసరి రాజేశ్వరి, భూక్య విమల భాయ్, బానోత్ తిరోజ, ల కుటుంబ సభ్యులను బి ఆర్ ఎస్ నాయకులు బుధవారం పరామర్శించి ఓదార్చారు. మృతుల కుటుంబాలను పరమాసించిన వారిలో మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, మండల అధ్యక్షుడు అల్లం రవీందర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ బాబు, ప్రధాన కార్యదర్శిలు మడికొండ రవీందర్ రావు, ఏరుకొండ రాజేందర్,, నాయకులు రాజు నాయక్, గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి తిరుపతి, మోహన్ నాయక్, కార్యకర్తలు ఉన్నారు.

## తహశీల్దార్ నరేష్‌ను కలిసిన మాలమహానాడు నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 4 :

మణుగూరు తహశీల్దార్‌గా ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన అద్దంకి నరేష్‌ను బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మండల మాలమహానాడు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వేర్పుల నరేష్, ప్రధాన కార్యదర్శి బూర్గుల సతీష్, ఉపాధ్యక్షులు వేర్పుల సురేష్, వేర్పుల శంకర్, బూర్గుల సంజీవరావు, మధు, ఉల్లోజు బాబీ, సింగరేణి మాల ఉద్యోగుల సంఘం నాయకులు బూర్గుల వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పట్టాల పంపిణి

## -ఎమ్మెల్యే కోరం కనకయ్య

బయ్యారం,జూన్4,(ప్రభాతవార్త): ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. బుధవారం స్థానిక కోదండరాం ఫంక్షన్‌హాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టాలు తీసుకున్న వారు సత్వరమే ఇండ్ల నిర్మాణాలు చేపట్టి నాలుగు విడుతలుగా బిల్లులు పొందవచ్చన్నారు. లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణంలో ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. గతంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద నామలపాడు గ్రామంలో 27మందికి పట్టాలు ఇచ్చామని మొత్తంగా మండలంలో 400మందికి ఇందిరమ్మ ఇళ్ల పట్టాల లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో విజయలక్ష్మి, తహశీల్దారు నాగరాజు, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్‌నాయక్, పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కాంట్రాక్టర్ నారాయణరెడ్డి, ఇతర అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త

## భూభారతి సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

### -జిల్లా అధనపు కలెక్టర్ వీరబ్రహ్మాచారి

బయ్యారం,జూన్4,(ప్రభాతవార్త):



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అధనపు కలెక్టర్ వీరబ్రహ్మాచారి అన్నారు. బుధవారం బయ్యారం మండలంలోని గౌరారం గ్రామంలో జరుగుతున్న రెవెన్యూ సదస్సును అధనపు కలెక్టర్ వీరబ్రహ్మాచారి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొమరారం నుండి 22, గౌరారం నుండి 2 ధరఖాస్తులు వచ్చాయని తహశీల్దారు నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమం లో సీనియర్ అసిస్టెంట్, ఆర్.ఐ, జూనియర్ అసిస్టెంట్, రికార్డు అసిస్టెంట్, పంచాయతీ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న పూర్వ విద్యార్థులు

మరిపెడ,జూన్4,(ప్రభాతవార్త):



మరిపెడ మండలకేంద్రంలో బుధవారం స్థానిక శాంతినికేతన్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన 2004-05బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు తోటి మిత్రులకు సహాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. పూర్వవిద్యార్థులు బ్యాచ్‌కు చెందిన చంద్రుతండా వీరాచారి ఇటీవల మృతిచెందాడు. ఎల్లంపేట గ్రామానికి చెందిన బీరెడ్డి ఉమ ఆమె భర్తను కోల్పోయారు. వారి వారి కుటుంబ పరిస్థితులు తెలుసుకున్న తోటి పూర్వ విద్యార్థులు ఒక్కొక్కరికి రూ.20500 చొప్పున నాటి గురువులు రేపాల యాదయ్య, రాచకొండ రామచంద్రయ్యల చేతుల మీదుగా అందజేశారు. భవిష్యత్తులో వారి కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. శాంతినికేతన్ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని మిగతా వారు ఆర్థికంగా వెనుకబడి ఉన్న తోటి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. తోటి పూర్వవిద్యార్థులకు సహాయం అందించిన పూర్వ విద్యార్థులను నాటి గురువులతో పాటు గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎనగందుల దిలీప్‌కుమార్, శ్రావణ్, శేఖర్, విజయ్, రమేష్, రామోజి, విజయ్‌భాస్కర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు చెల్లించాలి

### -మున్సిపల్ కమిషనర్‌కు వినతి

మహబూబాబాద్ టౌన్,జూన్4,(ప్రభాతవార్త): మున్సిపల్ కార్మికులకు గత ఐదు నెలల నుండి వేతనాలు ఇవ్వలేదని వెంటనే వేతనాలు చెల్లించాలని సిఐటియు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, బి.అజయ్‌లు డిమాండ్ చేశారు. బుధవారం మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ఐదు నెలలుగా జీతాలు రాకపోతే వారు కుటుంబాలను ఏ విధంగా పోషించుకుంటారని ప్రశ్నించారు. అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి వెంటనే వారికి ఐదు నెలల వేతనాన్ని చెల్లించాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. కార్మికులకు వేతనాలు ఇవ్వనందున పనులను నిలుపుదల చేయాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాగన్న, శ్రీనివాస్, మధుసూదన్, శ్రీకాంత్, శ్రీనివాస్, విజయ్, రమణ, ప్రియాంక, అశోక్, రామస్వామి, మురళి, పుష్పరాజ్, చిరంజీవి, వీరన్న, సుజాత, లక్ష్మి, ఎల్లయ్య, వెంకన్న, అమృత, పద్మ తదితరులు పాల్గొన్నారు.



## రాజపల్లె పెద్దమ్మతల్లికి మెపా ప్రత్యేక పూజలు

నర్సంపేట, జూన్ 4, (ప్రభాతవార్త



మండలంలోని రాజపల్లె గ్రామంలో ముదిరాజ్‌ల కులదైవం పెద్దమ్మతల్లి బోనాల వేడుకను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజపల్లె గ్రామ ముదిరాజ్ కుల పెద్దలు గుళ్ల సతీష్‌ముదిరాజ్, పొన్నం రమేష్ ఆహ్వానం మేరకు మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ఆధ్వర్యంలో మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవ భక్తి కలిగి ఉండాలన్నారు. ఈర్ష్య అసూయలు పక్కనబెట్టి జాతి అభివృద్ధి కోసం సంఘటితంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పెద్దమ్మతల్లి ఆలయానికి భూదానం చేసిన గూళ్ల అశోక్, గూళ్ల సమయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు.

## కొనసాగుతున్న భూభారతి సదస్సులు

నల్లబెల్లి, జూన్ 4, (ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి కార్యక్రమం మండలంలో రెండో రోజు గుండ్లపహాడ్ రామతీర్థం గ్రామంలో కొనసాగింది. గుండ్లపహాడ్ గ్రామం నుండి రైతులు 120 దరఖాస్తులు చేసుకోగా రామతీర్థం గ్రామం నుండి 60 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని తహసీల్దార్ ముప్పు కృష్ణ పేర్కొన్నారు. భూసమస్యల పరిష్కారం కోసమే ఈ భూభారతి కార్యక్రమమని ఈ కార్యక్రమాన్ని అన్నదాతలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఎక్కువగా సాదాబైనామా వారసత్వం, డిజిటల్ సంతకం పెండింగ్, లావని పట్టతో పాటు మిస్ అయిన సర్వే నెంబర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రైతులు దరఖాస్తు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతితో రైతుల సమస్యలు పరిష్కారం

దుగ్గొండి, జూన్ 4, (ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతితో రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయని డిప్యూటి తహసీల్దార్ ఉమారాణి అన్నారు. మండలంలోని చలపర్తి, మందపల్లి గ్రామాల్లో బుదవారం భూభారతి రెవిన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల భూ సమస్యలు ఉంటే భూభారతిలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. తమ సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు మల్లయ్య, రాంబాబు, రంజిత్, సారంగం, సునిత, రాజేందర్, మురళి, నవ్య, భరత్, పంచాయతీ కార్యదర్శి కావ్య తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికే భూభారతి

### -తహశీల్దారు కృష్ణవేణి

మరిపెడ,జూన్4,(ప్రభాతవార్త):




రైతుల భూసమస్యలను శాశ్వతంగా పరిష్కరించడానికే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని మరిపెడ తహశీల్దారు కె.కృష్ణవేణి అన్నారు. బుధవారం మండలంలోని గుండెపూడి గ్రామంలో భూభారతి చట్టం అమలులో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించి రైతుల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని చిన్న,సన్నకారు రైతులు భూసమస్యలపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. భూభారతి ద్వారా రైతుల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు. భూ సమస్యలు ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. వారి వెంట ఆర్.ఐ రెడ్డిమల్ల శరత్‌కుమార్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మహబూబాబాద్ అగ్రికల్చర్,జూన్4,(ప్రభాతవార్త):



సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మహబూబాబాద్ రూరల్ ఎస్సై దీపిక అన్నారు. బుధవారం స్థానిక టిఎస్ మోడల్‌స్కూల్‌లో సర్వేయర్లకు జరుగుతున్న శిక్షణ తరగతుల్లో సైబర్‌క్రైమ్ పట్ల అవగాహన కల్పించారు. మ్యాట్రిమోనియల్ ఫ్రాడ్స్, ఓటిపి ఫ్రాడ్స్, స్టాక్ మార్కెట్‌లో ఇన్వెస్ట్‌మెంట్‌కు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కానిస్టేబుళ్లు సురేష్, సోమల్లు, ఉమ, స్కూల్ హెడ్మాస్టర్ ఉపేందర్‌రావులు పాల్గొన్నారు.

## రైతులు పండించిన పంటనే విత్తనాలుగా వాడుకోవాలి

ఇనుగుర్తి ప్రభాతవార్త జూన్ 4



రైతులు పండించిన పంటనే విత్తనాలుగా వాడుకోవాలని ఏఓ భూక్య మహేందర్ రైతులకు సూచించారు మండల కేంద్రంలోని రైతు వేదికలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న నాణ్యమైన విత్తనం రైతుకు నేస్తంలో భాగంగా మండలంలో ప్రతి రెవెన్యూ గ్రామానికి ముగ్గురు రైతులకు వరి WGL-44, WGL1246, WGL 1355పెసర MGG385, నాణ్యమైన విత్తనాలు మూడు కిట్ల చొప్పున రైతులకు బుధవారం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన విత్తనాలను రైతులు పండించి తిరిగి ఆ విత్తనాలు మిగతా రైతులకు అందించి పంట వేసుకునేలా చేయడం ప్రభుత్వ ఉద్దేశం అని ఈ విధంగా రైతులకు తోడ్పాటు అందిస్తే రైతులే విత్తనాలు తయారు చేసుకోవడం వలన వ్యవసాయంలో కొంత ఖర్చు తగ్గించడమే కాకుండా నాణ్యమైన విత్తనాలను రైతులకు అందుతాయని తెలిపారు ఏఈఓ భాస్కర్ రైతులు తదితరులు పాల్గొన్నారు

## రైతులు పండించిన పంటనే విత్తనాలుగా వాడుకోవాలి

ఇనుగుర్తి ప్రభాతవార్త జూన్ 4



రైతులు పండించిన పంటనే విత్తనాలుగా వాడుకోవాలని ఏఓ భూక్య మహేందర్ రైతులకు సూచించారు మండల కేంద్రంలోని రైతు వేదికలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న నాణ్యమైన విత్తనం రైతుకు నేస్తంలో భాగంగా మండలంలో ప్రతి రెవెన్యూ గ్రామానికి ముగ్గురు రైతులకు వరి జూబిలి44, జూబిలి1246,జూబిలి1355పెసర టీబిబి 385, నాణ్యమైన విత్తనాలు మూడు కిట్ల చొప్పున రైతులకు బుధవారం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన విత్తనాలను రైతులు పండించి తిరిగి ఆ విత్తనాలు మిగతా రైతులకు అందించి పంట వేసుకునేలా చేయడం ప్రభుత్వ ఉద్దేశం అని ఈ విధంగా రైతులకు తోడ్పాటు అందిస్తే రైతులే విత్తనాలు తయారు చేసుకోవడం వలన వ్యవసాయంలో కొంత ఖర్చు తగ్గించడమే కాకుండా నాణ్యమైన విత్తనాలను రైతులకు అందుతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఈఓ భాస్కర్ రైతులు తదితరులు పాల్గొన్నారు

## నాణ్యమైన విత్తనాలతో లాబసాటి వ్యవసాయం


నెల్లికుదురు, జూన్ 4, ప్రభాతవార్త

నాణ్యమైన విత్తనాలతో లాబసాటి వ్యవసాయానికి సోపానాలని స్థానిక మండల వ్యవసాయ అధికారి ఎస్కె యాస్మీన్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన రైతన్నకు నేస్తం కార్యక్రమంలో స్థానిక ఏఈఓలతో కలిసి రైతులకు నాణ్యమైన వరి,మిరుప విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏఎఓ యాస్మీన్ మాట్లాడుతూ....వ్యవసాయ శాఖ,రాష్ట్రప్రభుత్వం,ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నాణ్యమైన విత్తనాలను రెవిన్యూ గ్రామానికి ఇద్దరు,గ్రామానికి ఒక్క రైతు చొప్పున పెసర విత్తనాలను పంపిణీ చేసినట్లు తెలిపారు.విత్తనాల పంపిణీ తరువాత విత్తనోత్పత్తిపై వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనలను అందించడం జరుగుతుందన్నారు. ఏఈఓలు వల్లంల ప్రవీణ్, లకావత్ రవి నాయక్,అడ్డగట్ల ప్రతిభ, రాంపెల్లి చందనలతోపాటు వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిక

చెన్నారావుపేట, జూన్ 4, ప్రభాతవార్త




మండలంలోని లింగాపురం గ్రామంలో పలువురు బిఆర్ఎస్ పార్టీ నుండి బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు బిఆర్ఎస్ పార్టీ మాజీ విద్యాకమిటీ చైర్మన్ వేములపల్లి కుమారస్వామి, వేములపల్లి శివకృష్ణ, ముదిగొండ రాజుతో పాటు మరికొంత మంది బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యకర్తలు నాయకులంతా ఐక్యంగా ఉంటూ పార్టీ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, మాజీ వైస్ ఎంపిపి పురం రాంబాబు, మాజీ సొసైటి వైస్ చైర్మన్ రాజబోయిన దూదయ్య, తప్పెట స్వామి, పండుగ రాజు, తెలగోల రాజు తదితరులు ఉన్నారు.

## రైతులు ప్రభుత్వం అందించే రాయితీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 4 :

ప్రతిఒక్క రైతు రాష్ట్రప్రభుత్వం అందించే రాయితీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామంలోని రైతువేదిక నందు డబ్ల్యూజీఎల్-44 రకం వరి విత్తనాలు, ఎంజీజీ-295 రకం పెసర విత్తనాలను రైతులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులు నాణ్యమైన విత్తనాలతో పంటలు పండించి మంచి దిగుబడి సాధించాలన్నారు. వచ్చేసీజన్ కోసం విత్తనాలను రైతులే తయారుచేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రాహుల్‌రెడ్డి, ఏఈవో కొమరం లక్ష్మణరావు, డీటీ రామారావు, ఆర్ఐ గోపి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, సామా శ్రీనివాసరెడ్డి, తరుణ్‌రెడ్డి, రైతులు కొమరం వెంకటమ్మ, తెల్లం రమణ, నాదెండ్ల సతీష్, కలబోయిన ప్రసాద్ పాల్గొన్నారు.

## అత్యంత ప్రతిష్టాత్మకంగా భూభారతి

- భూభారతితో రైతులకు మేలు

- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 4 :

రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని అమలుపరుస్తుందని, గత ప్రభుత్వం ధరణి పోర్టల్ పేరుతో ఎన్నో అవకతవకలు చేసిందని, ఎంతోమంది రైతులు నష్టపోయారని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొని మాట్లాడారు. కొత్తగా వచ్చిన భూభారతి చట్టం ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. రైతులందరికీ అర్థమయ్యే రీతిలో భూముల వివరాలు ధరఖాస్తు రూపంలో గ్రామ రెవెన్యూశాఖ అధికారులకు అందజేసి భూముల వివరాలు రికార్డులో నమోదు చేసుకోవాలన్నారు. ప్రతిగ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ధరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. సదస్సులకు హాజరుకాలేని రైతులు నేరుగా తహశీల్దార్ కార్యాలయంలో ధరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో డీటీ కె.రామారావు, ఆర్ఐ డి.జగోపి, ఆపరేటర్ శ్రీనివాస్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, తరుణ్‌రెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా సర్వే

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 4 :

మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని వలస ఆదివాసీ గిరిజనగ్రామం విప్పల గుంపులో మలేరియా సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆగ్రామంలో జ్వరపీడితుల నుంచి రక్తనమూనాలు సేకరించి మందులు అందజేశారు. అనంతరం మలేరియాపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు రాంప్రసాద్, కృష్ణ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో

నర్సింహుల పేట,జూన్04.... ప్రభాత వార్త



భూ సమస్యలున్న ప్రతి ఒక్కరూ భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని లోకల్ బాడీ అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో సూచించారు.బుధవారం మండలంలోని పెద్దనాగారం క్లస్టర్ పరిధిలోని రైతు వేదిక కార్యాలయంలో నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు.ఎవరికైనా భూ సమస్యలు ఉంటే రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఇబ్బందులు పడుతున్న వారి కోసమే ఈ సదస్సులను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు.ఫిర్యాదులపై తహసీల్దార్ విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటారని చెప్పారు.అక్కడ పరిష్కారం లభించకపోతే ఆర్డీవోకు ఆపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయవచ్చునని సూచించారు.పెద్దనాగారం క్లస్టర్ పరిధిలో 109 భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను అధికారులు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ రమేష్ బాబు,ఆర్ఐ అకీల్,ఏఎస్ ఓ కిరణ్,రెవిన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## బోనస్ రైతులకు భరోసా

నరసింహుల పేట.. జూన్ 4 ప్రభాత వార్త

ప్రభుత్వం రైతుల సంక్షేమ దృష్టిలో పెట్టుకొని రైతులు సన్న రకం వరి ధాన్యాన్ని సాగు చేస్తే కింటాకు 500 రూపాయల బోనస్ మద్దతు ధరతో కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో గత ఏడాది వానాకాలం మించి ఈ యాసంగిలో పంట దిగుబడి భారీగా పెరిగిందని ప్రాథమిక వ్యవసాయ బ్యాంకు చైర్మన్ సంపేట రాము గౌడ్ అన్నారు బుధవారం మండల కేంద్రంలో వ్యవసాయ బ్యాంకులో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులకు ఆసరాగా ఉండేందుకు సన్న రకం ధాన్యాన్ని సాగు చేస్తే బోనస్ కల్పిస్తామని ఇచ్చిన మాట ప్రకారం గత వానాకాలం సీజన్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో రైతులకు అమ్ముకున్న రైతులకు కింటాకు 500 బోనస్ వేయడంతో ప్రభుత్వం బోనస్ వేయడంతో రైతులు ఎంతో సంతోషంతో బోనస్ భరోసాగా ఉండడంతో గత వానాకాలం సీజన్ కు మించి ఈ యాసంగి రైతులు దొడ్డు రకాలకు స్వస్తి పలికి సన్న రకం ధాన్యాన్ని ఎక్కువగా సాగు చేశారు రైతుల సంక్షేమ దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ ఆదేశాలు డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ ఆదేశాలతో మండలంలోని ప్రాథమిక వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో ఉమ్మడి నర్సింలపేట మండలంలో 12 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు నరసింహుల పేట పెద్దనాగారం దంతాలపల్లి గున్నపల్లి వేములపల్లి పెద్ద ముప్పారం వన్ పెద్ద ముప్పారం టు రేపు ని దాట్ల రామవరం బీర్ శెట్టి గూడెం గ్రామాలలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటికే ఏడు కొనుగోలు కేంద్రాల్లో 100!! పూర్తి కావడం జరిగిందని ఈ మొత్తం 12 కేంద్రాల ద్వారా 22 83 మంది రైతులకు గాను419988 బస్తాలను కొనుగోలు చేయడం జరిగిందని ఈ సంవత్సరం పెరిగిన ధాన్యం దృష్టిలో పెట్టుకొని వచ్చే వానకాలం సీజన్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు.



## విత్తనాల షాపులపై అధికారుల తనిఖీలు

*కొత్తగూడ జూన్ 04 ప్రభాత వార్త*

మండల కేంద్రంలోని ఎరువులు, విత్తనాల దుకాణాలపై మండల టాస్క్‌ఫోర్స్ అధికారులు, తనిఖీలు చేపట్టారు. మండల టాస్క్ ఫోర్స్ బృందమైన తహశీల్దార్ కె .రాజు, వ్యవసాయ అధికారి జక్కుల ఉదయ్ కుమార్, ఎస్సై కుశ కుమార్ లు బుధవారం నాడు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా దుకాణాల్లో ఉన్న ఎరువులు, విత్తనాల స్టాక్‌ను అధికారులు పరిశీలించారు. అలాగే డీలర్ల లైసెన్సులు, లేబులింగ్, స్టాక్‌లను పరిశీలించారు. డీలర్లు, రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించాలని సూచించారు. ఎరువులు, విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## బీజేపీ మండల కార్యవర్గం కమిటీ

*కొత్తగూడ జూన్ 04 ప్రభాత వార్త*

బీజేపీ పూర్తి స్థాయి కార్యవర్గం ఏర్పాటు ను బీజేపీ ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం,బీజేపీ ములుగు జిల్లా ఎన్నికల ఇంచార్జి పెసరు విజయచందర్ రెడ్డి ఆదేశాలతో పూర్తి స్థాయి మండల కార్యవర్గాన్ని బుధవారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ బీజేపీ మండల అధ్యక్షులు యాదగిరి.మురళి ని ప్రకటించారు.బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు గా బోనాల ప్రవీణ్ చారి, వజ్జ రవి, బీజేపీ మండల ఉపాధ్యక్షులు గా బూర్క సారంగపాణి, కొట్టె శ్రీను, ఇద్దాం నర్సయ్య, వాసం కొమ్మలు,బీజేపీ మండల కార్యదర్శులుగా బోడ.బిందుజా,జాడి అశోక్, భాగ్యమ్మ,కవిత, మండల కోశాధికారి గా తుపాకుల పరుశురాం,



మండల కార్యవర్గ సభ్యులు గా కుమార్, రాములు, యాకయ్య, శరత్, సురేష్, శ్రీను,భూపాల్, వీరాస్వామి, లక్షి ్మ, తదితరులను ప్రకటించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ గిరిజన మోర్చా వనభందు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ.నవీన్ నాయక్, మండల నాయకులు సిరబోయిన. యాకయ్య, బోడ. సుమన్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి

*కొత్తగూడ జూన్ 04 ప్రభాత వార్త*

కొత్తగూడ మండలం వెలుబల్లి గ్రామానికి చెందిన జిట్టబోయిన శ్రీశైలం, ఎర్రబోతుల మేఘన, పొడిసెట్టి హేమలత, కొనుకటి వినోద, జక్కుల సమ్మయ్య,అను బాధితులు వివిధ అనారోగ్య సమస్యలతో ఆసుపత్రుల పాలై ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని వెలుబల్లి గ్రామ కమిటీ ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ కొత్తగూడ మండల నాయకులు, తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క కు విషయం చెప్పగా నే తక్షణమే స్పందించిన మంత్రి సీతక్క సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరు ఇచ్చారు..చెక్కుల వివరాలు జిట్టబోయిన శ్రీశైలం రూ.132000,



ఎర్రబోతుల మేఘన రూ. 21500, పొడిశెట్టి హేమలత రూ. 26000, కొనుకటి వినోద రూ.10 వేలు మొత్తం రూ. 279500 విలువగల ఆ యొక్క చెక్కులను బుధవారం రోజు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య ఆధ్వర్యంలో సంబంధిత బాధితులకు అందజేశారు.ఈ కార్యక్రమం లో మండల అధికార ప్రతినిధి ఇర్ప రాజేశ్వర్, కొత్తగూడ మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ బొల్లు రమేష్, వెలుబల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు అల్లాడి రాజు, బ్లాక్ కమిటీ సభ్యులు సిరబోయిన కళ్యాణ్, హోటల్ లక్ష్మన్, యాదగిరి కిరణ్, పొడిశెట్టి సురేష్త, పాల్గొన్నారు..

## బీడీ ఆకు కూలీలకు న్యాయం చేయాలి

*: తుడుందెబ్బ కొత్తగూడ జూన్ 04 ప్రభాత వార్త*

ఏజెన్సీ ప్రాంతంలో ఆ రెండు పంటగా భావించే తునికాకు సేకరణలో ఆదివాసులకు అన్యాయం చేస్తున్నారని ఆదివాసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకబోయిన రవి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తగూడ,గంగారం మండలాల్లో ని ఓటాయి,పూనుగొండ్ల తునికాకు యూనిట్స్ లలో తునికాకు సేకర్ణ కూలీలు, సేకరణ చేసిన అతునికాకు కు బోనస్ ఇతర బెనిఫిట్స్ రావాలంటే సదరు కూలీల పేరిట ఆకు సేకరణ చేసినట్లు పేర్లు నమోదు చేయాల్సిన అవసరం ఉంటుంది కానీ గుత్తే దారుతో కుమ్మక్కయి ఈ యూనిట్స్ లో ఇద్దరు సెక్షన్ అధికారులు పనిచేయాల్సి ఉన్నా, మరో సెక్షన్ అధికారిని బలవంతంగా పక్కకు పెట్టి,ఇంచార్జి సెక్షన్ అధికారిగా అదనపు భాద్యతల తో అల్లునూరి రాజేష్ అనే సెక్షన్ అధికారి తన అంగ బలం తో అక్రమ సంపాదన కోసం ఈ యూనిట్స్ లో ఏకచత్రాధిపత్యం తో విధులు నిర్వర్తిస్తున్న సదరు సెక్షన్ అధికారి రాజేష్ ఎదుల్లపల్లి కగ్రామానికి చెందిన గుత్తే దారు కుటుంబ సభ్యుల పేరిట బిల్ ఐడీ లు నమోదు చేసి వారు ఆకు సేకరణ చేసినట్లుగా వారినే కూలీలుగా చూపిస్తూ కూలీలకు చెందాల్సిన బోనస్,తో పాటు ఇతర బెనిఫిట్స్, గుత్తే దారు కుటుంబ సభ్యులకే వచ్చే విధంగా ఇతను సహకరిస్తూ బ్లాక్ కల్లాలను సైతం నడిపొంచడం లో కూడా ప్రధాన పాత్ర పోషిస్తూ,గుత్తే దారు ప్రయివేట్ గా కొనుగోలు చేసిన ఆకు ను రాయల్టీ తక్కువ చెల్లించే ఓటాయి యూనిట్ కి చెందినదిగా నమోదు చేసి అక్రమంగా తరలింపునకు పాల్పడే గుత్తే దారుకు కొమ్ము కాస్తూ కూలీల కు ఎలాంటి బెనిఫిట్ రాకుండా ఆయా యూనిట్స్ లో టార్గెట్ పూర్తి కాకుండా నే ఆకు సేకర్ణ ను నిల్పి వేసే విధంగా సహకరిస్తూ 30,నుండి 50 లక్షల రూపాయలను ,గుత్తే దారుకు దోచి పెట్టాడని ఇటీవల ఈ తునికాకు సేకర్ణ సమయం లో అక్రమంగా ఎలాంటి పర్మిషన్ లేకుండా తర్లిస్తున్న డీసీయం లోడ్ దాని విషయం లో ఇతనే సూత్ర దారి అని, దీని పై విజిలెన్స్ విచారణ చేపించి, ' ఆగబోయిన రవి,జిల్లా అధ్యక్షులు కుంజ నర్సింగ రావు,ఈక విజయ్ కుమార్,భూపతి రమేష్,సిద్దబోయిన లక్షీ ్మ నారాయణ,బంగారి సారంగపాణి పాల్గొన్నారు.

## అమరుడి కుటుంబానికి అందని సాయం

### ఆదుకోవాలంటున్న కుటుంబ సభ్యులు

*గూడూరు, జూన్ 4, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర సాధన మలి దశ ఉద్యమంలో పాల్గొని అమరులైన వారి కుటుంబాల్లో ఒకటిగా ఉన్న మండలంలోని బొల్లెపెల్లి ఎస్సీ కాలనికి చెందిన జనగం వెంకన్న కుటుంబం ప్రభుత్వ సాయం కోసం పదకొండేళ్లుగా ఎదురుచూస్తున్నది. జనమంతా ఒక్కటై కదం తొక్కిన తెలంగాణ పోరులో ఆటపాటలతో కూడిన ధూంధాంలకు ప్రత్యేకస్థానం ఉన్న విషయం తెలిసిందే. డప్పు కళాకారుడిగా ఉన్న జనగం వెంకన్న తాను కూడా తెలంగాణ ఉద్యమ పోరులో భాగస్వామి అయ్యాడు. ధూంధాంలలో పాల్గొని తన డప్పు చప్పుడు మారుమోగించాడు. ఉద్యమం కీలకదశకు చేరిన రోజుల్లో తెలంగాణ వస్తుందో రాదోనని ప్రజల నుండి ఆందోళనలు వ్యక్తమవుతున్న తరుణంలో అదే ఆవేదనతో జనగం వెంకన్న అక్టోబర్ 2011లో గుండెపోటుకు గురై మృతి చెందాడు. అతని మరణంతో భార్యాపిల్లలు పెద్దదిక్కును కోల్పోయారు. ఆ తర్వాత తెలంగాణ అమరవీరుల జాబితాలో ఆయన పేరును కూడా చేర్చారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఏర్పడిన బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ ఉద్యమ అమరవీరుల కుటుంబాలకు ఆర్థికసాయంతో పాటు మూడెకరాల భూమి, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామన్న హామీని అమలు చేయాలని అప్పట్లో ప్రజా ఉద్యమ కారుల వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకుడు గాదె ఇన్నయ్య ఆధ్వర్యంలో చేపట్టిన ఆలింగన యాత్రలో డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. మహబూబాబాద్ జిల్లా పర్యటన సందర్భంగా జిల్లాకు చెందిన జనగం వెంకన్నతో పాటు మరో అమరుడి కుటుంబాన్ని ఆదుకోవాలని తమ వేదికపై నుండి ఆయన డిమాండ్ చేసారు కూడా. అయితే ఇప్పటి వరకు తమ కుటుంబానికి ప్రభుత్వం నుండి ఎలాంటి సాయం అందలేదని వెంకన్న కుమారుడు విజయ్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేసారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తమను ఆదుకోకపోయినా ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం తమ కుటుంబం పరిస్థితిని గుర్తించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాడు. గత సంవత్సరం జూన్ 2న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు తమ కుటుంబాన్ని కూడాఆహ్వానించారని, తెలంగాణ అమరవీరుల జాబితాలో తమ తండ్రి వెంకన్న పేరు ఉన్నప్పటికీ తమ కుటుంబం ప్రభుత్వ పరంగా ఎలాంటి లబ్ది పొందని పరిస్థితి ఉందని విజయ్‌కుమార్ వాపోయాడు. రాష్ట్ర వ్యాప్తంగా గుర్తించిన ఎందరో తెలంగాణ అమరుల కుటుంబాలకు సాయమందించిన ప్రభుత్వం తమ నిరుపేద కుటుంబాన్ని పట్టించుకోకపోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమను ఆదుకోవాలని వెంకన్న భార్య యాకమ్మ, కుమారుడు విజయ్ శోకతప్త హృదయంతో వేడుకుంటున్నారు.




## క్రిమిసంహార మందు తాగిన మహిళ మృతి

*కేసముద్రం జూన్ 4 ప్రభాతవార్త*

మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన జల్లి నిర్మల (28) క్రిమిసంహారక మందు తాగి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు ఎస్సై మురళీధర్ రాజు తెలిపారు. కుటుంబ గొడవల నేపథ్యంలో మనస్థాపానికి గురై మూడు రోజుల క్రితం ఆమె గడ్డి మందు తాగిందని, వెంటనే మహబూబాబాద్ ఆసుపత్రికి తరలించి పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజీఎం తరలించగా చికిత్స పొందుతూ మరణించిందని తెలిపారు. కూతురు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## పిడి కొమ్ము రాజేందర్‌కు డాక్టరేట్

*కేసముద్రం, జూన్ 4, ప్రభాతవార్త*

కేసముద్రం ఉన్నత పాఠశాలకు చెంది పిడి కొమ్ము రాజేందర్‌కు జెఎన్టీయు ఆధ్వర్యంలో డాక్టరేట్ ప్రధానం చేసారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో ఎఫెక్ట్ ఆఫ్ అక్యూట్ మారతాన్ రన్నింగ్ ఆన్ ద అప్పర్ రెస్పిరేటరీ ట్రాక్ ఇన్ఫెక్షన్ స్టేటస్ అండ్ లంగ్ ఫంక్షన్ స్టేటస్ అమాంగ్ ది రిక్రియేషనల్ రన్నర్స్ అనే పరిశోధన గ్రంథాన్ని సమర్పించడం జరిగిందని రాజేందర్ తెలిపారు. ఈ క్రమంలో ఈనెల 3న నిర్వహించిన జెఎన్టీయు 13వ స్నాతకోత్సవంలో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, వైస్ ఛాన్సలర్ కిషన్‌కుమార్‌రెడ్డిల చేతుల మీదుగా డాక్టరేట్ పురస్కారం అందుకున్నట్లు ఆయన తెలిపారు. తన రిసెర్చ్‌కు సహకరించిన వారందరికి ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు

*గూడూరు, జూన్ 4, ప్రభాతవార్త*



నాణ్యమైన విత్తనాలు ఉపయోగించడం ద్వారా పంటల్లో అధిక దిగుబడులు సాధించవచ్చని ఎడిఎ శ్రీనివాసరావు. కెవికె శాస్త్రవేత్త రాంబాబు అన్నారు. గూడూరులోని రైతువేదిక భవనంలో 'నాణ్యమైన విత్తనం-రైతన్నకు నేస్తం' అనే కార్యక్రమంలో భాగంగా రైతులకు బుధవారం నిర్వహించిన అవగాహన సమావేశంలో వారు మాట్లాడారు. నాణ్యమైన విత్తనాలు వాడినప్పుడు ప్రతి పంటలో కనీసం 10 నుండి 15 శాతం వరకు దిగుబడులు పెరుగుతాయన్నారు. విత్తనాలు వ్యవసాయ పరిశోధన కేంద్రం ద్వారా సేకరించి సాగులో కొన్ని సాంకేతికతలను పాటిస్తే ఇది సాధ్యమన్నారు. ఆ పంట విత్తనాలనే తిరిగి మూడేళ్ల కాలం వరకు వాడుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా అభ్యుద రైతులకు నాణ్యమైన వరి, పెసర విత్తనాలను పంపిణి చేసారు. ప్రతి రెవెన్యూ గ్రామంలో ముగ్గురి చొప్పున అభ్యదయ రైతులను ఎంపిక చేసి ఈ మేలైన విత్తనాలు అందజేస్తున్నట్లు తెలిపారు. వీటితో అభ్యుదయ రైతులు మంచి దిగుబడులు సాధించి రాబోయే సీజన్‌లలో తమ గ్రామంలో ఇతర రైతులకు కూడా ఆ విత్తనాలను అందజేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎఓ అబ్దుల్‌మాలిక్, ఎఇఓలు అలేఖ్య, మనోజ్, వినయ్, మదు, సుస్మిత పాల్గొన్నారు.

## సమస్యలపై రైతుల ధరఖాస్తులు

*గూడూరు, జూన్ 4, ప్రభాతవార్త*

మండలంలోని గోవిందాపురం, అయోధ్యాపురం గ్రామాల్లో బుధవారం నిర్వహించిన రెండవ రోజు రెవెన్యూ సదస్సులు ప్రశాంతంగా జరిగాయి. తమ భూ సమస్యల గురించి ధరఖాస్తులు అందజేసేందుకు రైతులు పోటీపడ్డారు. గోవిందాపురం గ్రామంలో డిప్యూటీ తహసిల్దార్ కోమల ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో 114 మంది భూ సమస్యల గురించి ధరఖాస్తులు చేసుకోగా అందులో 71 ధరఖాస్తులు అసైన్డ్‌భూముల సమస్యల గురించే ఉన్నాయని తహసిల్దార్ నాగభవాని తెలిపారు. ఇదిలా ఉండగా అయోధ్యాపురం గ్రామంలో నిర్వహించిన సదస్సులో 149 అర్జీలు దాఖలయ్యాయని తెలిపారు. ఇందులో 124 ఎల్‌టిఆర్ కేసులకు సంబంధించి ఉన్నాయని, 6 కోర్టు కేసులకు సంబంధించినవి ఉన్నాయని తహసిల్దార్ నాగభవాని తెలిపారు. మిగతా గ్రామాలలో కూడా రెవెన్యూ సదస్సులు ఇదే విధంగా ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని తహసిల్దార్ కోరారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

## బడిబాట 2025 26 ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక తో విజయవంతం చేయాలి

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,**

జూన్ 6వ తేదీ నుండి 202526 విద్యా సంవత్సరం బడిబాట కార్యక్రమం ప్రారంభ నేపథ్యంలో ఆ కార్యక్రమానికి సంబంధించి అనుసరించే రోజువారి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్,జిల్లా విద్యాశాఖ అధికారి జి.పాణిని తెలిపారు.ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడానికి మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరూ శక్తివంచన లేకుండా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్,జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...క్షేత్రస్థాయిలో బడిబాట కార్యక్రమం విజయవంతం, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచడానికి జిల్లా విద్యాశాఖ అధికారి,ములుగు

**మండల విద్యాశాఖ అధికారులు,విద్యాశాఖ సిబ్బందికి పలు సూచనలు చేశారు. సూచనలు**

1)జిల్లాస్థాయిలో,మండల స్థాయిలో, గ్రామస్థాయిలో అనుబంధ శాఖలలో ఉన్న అధికారులు, సిబ్బందితో ఒక సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవాలి.

2) ప్రతి పాఠశాలకు సంబంధించిన విలేజ్ ఎడ్యుకేషన్ రిజిస్టర్ ను సంబంధిత శాఖల సహకారంతో అప్డేట్ చేసుకోవాలి.

3) ముఖ్యంగా క్యాచ్ మెంట్ ఏరియా, తమ పాఠశాల పరిధిలో ఉన్నటువంటి తమ పాఠశాలకు వచ్చే బడి ఈడు పిల్లల వివరాలను సేకరించాలి.డ్రాప్ అవుట్స్,ఓఎస్సి ఉన్నట్లయితే వారి వివరాలను కూడా సేకరించుకోవాలి.

4) ఉల్లాస్ కార్యక్రమం అమలు,టాస్ లో భాగంగా బడిబాట నిర్వహణలో ఇంటింటి సర్వే చేస్తున్నప్పుడు 15 సంవత్సరాలు పైబడిన నిరక్షరాస్యుల వివరాలను కూడా సేకరించాలి.



5) జిల్లా,మండల గ్రామస్థాయిలలో ఉల్లాస్ కమిటీలు ఏర్పాటు చేయబడినవి.భవిష్యత్తులో నిరక్షరాస్యులు అయినటువంటి వయోజనులను అక్షరాస్యులుగా మార్చటలో ఈ కమిటీలు తమ పాత్ర నిర్వహించడం జరుగుతుంది.

6) బడిబాట నిర్వహించడానికి కావలసిన ప్రచార కరపత్రములు, వాల్ పోస్టర్స్ , పోర్టబుల్ సౌండ్ సిస్టం ఏర్పాటు చేసుకోవాలి.అలా ప్రతి పాఠశాల యొక్క టార్గెట్ గ్రూపును గుర్తింపు చేసుకొని, వారి గృహాలను, తల్లిదండ్రులను సందర్శించడానికి రోజువారి కార్యాచరణను తయారు చేసుకోవాలి.

7) బడిబాటలో ఉపాధ్యాయులందరూ స్వచ్ఛందంగా పాల్గొనాలి. ప్రధానోపాధ్యాయులు తమ ఉపాధ్యాయులందరితో కోఆర్డినేట్ చేసుకొని ప్రణాళికను ఏర్పాటు చేసుకొని ముందుకు వెళ్లాలి.ముఖ్యంగా పూర్వపు విద్యార్థులు, ఎన్జీవోలు, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రస్తుతం చదువుతున్న విద్యార్థుల యొక్క సహకారం కూడా తీసుకోవాలి.

8) ఆరోజున ఎంతమంది విద్యార్థుల తల్లిదండ్రులను కలవాలో ముందుగా ఒక ప్రణాళిక వేసుకుని, వారి అడ్రస్ లు ఫోన్ నెంబర్లు కూడా తెలుసుకుని వీలైతే ఫోన్ ద్వారా వారికి ముందస్తు సమాచారం అందించి అందరూ కలిసి వెళ్లాలి.

9) ముఖ్యంగా బడిబాట నిర్వహించడానికి కంటే ముందుగానే మన ప్రభుత్వ పాఠశాలల యొక్క గొప్పతనాన్ని, పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులు, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, ప్రభుత్వ పాఠశాలలో చదవడం వల్ల కలిగే ప్రయోజనాలను కరపత్రంలో ప్రింట్ చేయించుకుని వాటిని విద్యార్థులు తల్లిదండ్రులకు వివరించాలి.

**మన ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం ఉన్న అత్యుత్తమ వసతులు,సౌకర్యాలు.**

1) సువిశాలమైన తరగతి గదులు,క్రీడా ప్రాంగణం.

2) ఆహ్లాదకరమైన వాతావరణం.

3) ఉన్నత విద్యార్హతలు, అనుభవం, అంకిత భావం కలిగిన ఉపాధ్యాయులచే విద్యా బోధన.

4) ప్రతిరోజు రుచికరమైన పోషక విలువలతో కూడిన మధ్యాహ్న భోజనం.

5) వారానికి మూడుసార్లు రాగి జావా పంపిణీ.వారానికి మూడుసార్లు కోడిగుడ్లు.

6) బాల బాలికలకు వేరువేరుగా మరుగుదొడ్ల సౌకర్యం.

7) అత్యాధునికమైన సాంకేతికతతో కూడిన ఐఎఫ్పి లచే విద్యాబోధన.

8) ప్రతి తరగతికి డిజిటల్ విద్యా బోధన.

9) ప్రొజెక్టర్లు, కేయాన్లు, కంప్యూటర్లు, క్రోమ్ బుక్స్, ట్యాబ్ లతో విద్యా బోధన.

10) సిఎస్ఆర్ సహకారంతో ప్రతి పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాల ఏర్పాటు.

11) ప్రత్యేకంగా రూపొందించిన సైన్స్ కిట్, మాథ్స్ కిట్ లతో విద్యాబోధన.ఆధునికమైన సైన్స్ లాబ్.గ్రంథాలయం ఏర్పాటు.

12) ప్రతి విద్యార్థికి ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్కులు, వర్క్ బుక్కుల పంపిణీ.

13) ఉచితంగా స్కూల్ యూనిఫామ్ పంపిణీ.

14) విద్యార్థుల సౌకర్యం మరియు సంరక్షణ కొరకే వివిధ రకాల క్లబ్బుల ఏర్పాటు.

15) విద్యాపరంగా ఎస్సిఇఆర్టి వారిచే రూపొందించిన ఎఫ్ ఎల్ ఎన్, ఎల్ఐపి వంటి ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ.

16) విద్యార్థులలో అంతర్గతంగా దాగి ఉన్న నైపుణ్యాలను గుర్తించి వారి అభిరుచులకు తగిన విధంగా వివిధ అంశాలలో ప్రత్యేక శిక్షణ.

కెరీర్ గైడెన్స్

ప్రతి నెల మూడవ శనివారం ప్రత్యేకంగా తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించడం...

**బాలసభలు నిర్వహించడం ..**

పైన పేర్కొన్న ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతలను క్షేత్రస్థాయిలో విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేస్తూ ఈ విద్యాసంస్థలలో విద్యార్థుల నమోదు పెంచేలా కృషి చేయాలని,బడిబాటలో గ్రామంలోని యువకులు,విద్యాభిమానులు, స్వచ్ఛంద సంస్థలు ప్రజాప్రతినిధులు, విద్యాభిమానులను కలుపుకొని పాఠశాలను బలోపేతం చేయాలని వారు కోరారు.మండల విద్యాశాఖ అధికారులు ప్రతిరోజు బడిబాటలో నమోదు అవుతున్న విద్యార్థుల సంఖ్యను పాఠశాల వారీగా జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి తెలియజేయాలని వారు అన్నారు.

## సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

**మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:**

వర్షాకాలం సందర్భంగా సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. బుధవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పొతో కలసి ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా జిల్లాలోని ప్రజలకు సీజనల్ వ్యాదుల బారిన పడకుండా ముందస్తు సమావేశాలు నిర్వహించాలని, మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలకు డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా, విష జ్వరాలపై పూర్తి అవగాహన తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో పంచాయతీలు, పట్టణస్థాయిలో మున్సిపల్, విద్యా సంస్థలలో ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో టిబి నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కార్యాచరణ ప్రకటించిందని, జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటి హెల్త్ సెంటర్‌లు, గ్రామాల వారిగా సర్వే నిర్వహించి ప్రస్తుతం ఉన్న నివేదికల ప్రకారం ప్రత్యేక మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రుల్లో అన్ని వసతులు కల్పించాలని, ముందస్తు ప్రణాళిక రూపొందించాలని, వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి రవిరాథోడ్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్, డాక్టర్ వెంకట్రాములు, డాక్టర్ జగదీష్, డాక్టర్ వెంకట్, మండల ప్రత్యేక అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.



## కల్తీ,నాణ్యత లేని విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ములుగు జిల్లా వ్యాప్తంగా విత్తన విక్రయాల అక్రమాలు, నకిలీ పురుగు మందుల విక్రయాల కట్టడికై జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ క్షేత్రస్థాయిలో దృష్టి సారించారు. అనుక్షణం వ్యవసాయ శాఖ అధికారులను అప్రమత్తం చేస్తూ అకస్మాత్తుగా విస్తృత తనిఖీలు చేపట్టే విధంగా జిల్లా అధికార యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేశారు.

**ప్రభుత్వం గుర్తించిన నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు అమ్మాలి. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ములుగు జిల్లాలోని సమస్త విత్తన ఎరువుల, పురుగు మందుల డీలర్ల శిక్షణ కార్యక్రమం నిర్వహించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విత్తన డీలర్లు అందరూ కూడా ప్రభుత్వ ఆదేశానుసారము వ్యవసాయ శాఖ సూచనలు మేరకు విత్తన కొనుగోలు చేసిన ప్రతి రైతుకి బిల్ ఇవ్వవలసిందిగా అట్టి బిల్లు మీద లాట్ నెంబర్, ఎక్స్పైరీ డేట్ రైతు యొక్క పూర్తి వివరాలు రాయాలని దాని మీద తప్పకుండా విత్తన షాపు యజమాని, రైతు సంతకము తీసుకోవాలని ఆదేశించారు.ఇట్టి బిల్లును పంట కాలువ అయ్యే వరకు కూడా భద్రపరుచుకోవాలని ప్రభుత్వ అనుమతి పొందిన విత్తనాలను మాత్రమే అమ్మకాలు చేయాలని అదేవిధంగా వరి పంటకు సంబంధించి కేఎన్ఎం 1638, ఎంటియు 1224 రకాలు అవుట్ టన్ను సరిగా రావడం లేదని, నూక శాతం ఎక్కువగా వస్తున్న ఈ రకాలను తక్కువ విస్తీర్ణంలో సాగు చేసే విధంగా



చూడవలసిందిగా కోరారు. ప్రభుత్వం గుర్తించిన నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు అమ్మాలని, విత్తనాలు అధిక ధరలకు, కల్తీ, నాణ్యత లేని విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. విక్రయదారులను సున్నితంగా హెచ్చరించారు. పోలీస్, వ్యవసాయ శాఖలతో టాస్కోఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగిందని ఫోర్స్ బృందాలు ములుగు జిల్లాలోని ప్రతి విత్తన షాపులని విధిగా తనిఖీ చేయాలని ఆకస్మిక దాడులు నిర్వహించాలని ఏదైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు వారి దృష్టికి వచ్చినచో కఠినమైన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు.



**చట్టాలు ఉల్లంఘించినచో కఠిన చర్యలు ఉంటాయి..సురేష్, జిల్లా వ్యవసాయ అధికారి**

చట్ట వ్యతిరేక కార్యకలాపాలు గాని చట్ట ఉల్లంఘన చేసినచో కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో అమాయక రైతులకు కల్తీ,నకిలీ విత్తనాలు,నకిలీ పురుగుమందుల విక్రయాలు చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, జిల్లాలోని రైతు శ్రేయస్సు తమకు ముఖ్యమని అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఎన్.రవీందర్ డిఎస్పీ, సహాయ వ్యవసాయ సంచాలకులు అవినాష్ వర్మ, ఏటూరు నాగారం, టాస్కోఫోర్స్ సిఐ రమేష్, సమస్త మండల వ్యవసాయ అధికారులు, ఎరువులు, పురుగుమందులు, విత్తనాల షాపుల యజమానులు, తదితరులు పాల్గొన్నారు.